విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, శుక్రవారం 08, నవంబర్ 2024

మధ్యాహ్న భోజనం కొనసాగించాలి

విశాలాంధ్ర - నంద్యాల అర్బన్ : ఇంటర్ విద్యార్థిని, విద్యార్థులకు మధ్యాహ్న భోజనం పథకం కొనసాగించాలని నంద్యాల జిల్లా ఏఐఎస్ఎఫ్ కార్యదర్శి ధనుంజయ్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రం నంద్యాల పట్టణంలోని సాయిబాబా నగర్ సర్కిల్ నందు ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఎత్తివేసిన ఇంటర్ విద్యార్థుల మధ్యాహ్న భోజన పథకాన్ని కూటమి ప్రభుత్వం కొనసాగించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో వివిధ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడతామని ఆయన పేర్కొన్నారు. ధర్నా కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కోశాధికారి సురేష్, జిల్లా సహాయ కార్యదర్శి ఎర్రిస్వామి, పట్టణ అధ్యక్షా, కార్యదర్శులు సంతోష్, తరుణ్ పాల్గొన్నారు.

ఉచిత ఇసుకను ప్రభుత్వమే సరఫరా చేయాలి

విశాలాంధ్ర - డోన్: ఉచిత ఇసుకను ప్రభుత్వమే సరఫరా చేయాలని బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు, ఐటీయుసి నాయకులు తెలిపారు. భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డు పునరుద్ధరించాలి కోరుతూ నవంబర్ 11న జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు జరిగే ధర్నాను జయప్రదం చేయాలని రాష్ట్రవ్యాప్తంగా భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని, కోరుతూ స్థానిక పట్టణం నందు బిల్డింగ్ వర్కర్స్ ఆర్‌సిసి యూనియన్ సమావేశము సుధాకర్ నాయుడు అధ్యక్షతన జరిగింది. అనంతరం బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వము భవనిర్మాణ కార్మికులకు ఇచ్చిన హామీలు నిలబెట్టుకోవాలని నిరసన తెలియజేసారు. ఈ సందర్భంగా ఏఐటీయుసి జిల్లా ప్రధాన కార్యదర్శి పి.సుంకయ్య ఏఐటీయుసి డోన్ నియోజకవర్గం అధ్యక్ష కార్యదర్శులు పుల్లయ్య, అబ్బాస్ లు మాట్లాడుతూ రాష్ట్రంలో భవన నిర్మాణ కార్మికుల పరిస్థితి పెనం పై నుండి పొయ్యిలో పడిన చంధంగా వుందన్నారు. ఎన్నికల సమయంలో కూటమి ప్రభుత్వం గెలిస్తే ఇసుక పాలసీని మారుస్తామని అందరికీ ఇసుక ఉచితంగా ఇస్తామని చెప్పారన్నారు. సంక్షేమ బోర్డును పునఃప్రారంభించి భవన నిర్మాణ కార్మికుల ఆదుకుంటామని, నేడు ప్రభుత్వం అధికారంలోకి రాగానే మొదటి సంతకం భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డు ఫైల్ మీద పెడతామని చెప్పిన నేతలు అధికారంలోకి రాగానే అవన్నీ మరిచిపోయి చంద్రబాబు ప్రభుత్వం వచ్చి నెలలు గడుస్తున్నా 50 లక్షల మంది కార్మిక ప్రయోజనాల కోసం ఏర్పడిన సంక్షేమ బోర్డు నిధులు, విధులు, వినియోగంపై చర్చించి చర్యలు తీసుకోక పోవడం దుర్మార్గమన్నారు. ప్రభుత్వం తక్షణమే సంక్షేమ బోర్డు పునరుద్దరణ చేయాలని వారు అన్నారు ఈ కార్యక్రమంలో బిల్డింగ్ ఆర్‌సిసి వర్కర్స్ యూనియన్ నాయకులు యాడికి రెహమాన్ మోహన్ అధిక సంఖ్యలో భవన నిర్మాణ కార్మికులు పాల్గొన్నారు.

మండల సమావేశంపై వెలువెత్తుతున్న విమర్శలు

విశాలాంధ్ర - కొలిమిగుండ్ల: కొలిమిగుండ్ల మండల సర్వసభ్య సమావేశంలో పాల్గొని వివరణ ఇవ్వడంపై విమర్శలు వెలువెత్తుతున్నాయి. మండల పరిషత్ అధ్యక్షురాలు నాగవేణి అధ్యక్షతన ఎంపీడీవో ప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం సర్వసభ్య సమావేశం జరిగింది. ముఖ్య అతిథిగా జెడ్పి చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి పాల్గొన్నారు. ఎంపీటీసీలు సర్పంచులు ఆయా శాఖ మండల అధికారులు పాల్గొనగా మండల విద్యాశాఖ అధికారులు ఇద్దరు ఉన్నప్పటికీ వారు హాజరు కాకపోగా ఆ శాఖ నుండి అవుట్సోర్సింగ్ అకౌంటెంట్ ఉద్యోగి పాల్గొనడంపై విమర్శలు వెలువెత్తుతున్నాయి. సభ్యులతోపాటు జడ్పీ చైర్మన్ మండలంలో నెలకొన్న విద్యా సమస్యలపై పలు ప్రశ్నలు సంధించడంతో ఔట్సోర్సింగ్ ఉద్యోగి సమాధానాలు చెప్పడంతో అందరూ ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. మండల విద్య అధికారులు ఇవ్వవలసిన వివరణలు ఆ శాఖ ఔట్సోర్సింగ్ ఉద్యోగి ఇవ్వడం ఏంటని ప్రశ్న తలెత్తుతున్నది.

మిడ్ డే మీల్స్ నిర్వాహకుల తొలగింపు, నిలిచిపోయిన నాడు నేడు పనులు, విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించుట తదితర వాటిపై జడ్పీ చైర్మన్ వివరణ అడగగా ఔట్సోర్సింగ్ ఉద్యోగి చెప్పిన సమాధానాలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏదేమైనా మండల విద్యాశాఖ అధికారులు పాల్గొనకుండా అవుట్సోర్సింగ్ ఉద్యోగి మండల సమావేశానికి పంపడంపై విమర్శలు వెలువెత్తుతున్నాయి.

అగ్ని ప్రమాద బాధితులకు సహాయం

విశాలాంధ్ర - మహానంది: మండలం గాజులపల్లి గ్రామంలో రెండు రోజుల కిందట రెండు పూరి గుడిసెలు ప్రమాదవశాత్తు కాలీ బూడిద అయ్యాయి. నక్క సుబ్బుడు, నక్క లింగమయ్య వీరి కుటుంబాలు నిరాశ్రయులైనారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా ప్రెసిడెంట్ గవర్నర్ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా రెడ్ క్రాస్ చైర్మన్ దస్తగిరి పర్ల సహకారంతో వీరికి మహానంది మండలం రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో 50 కేజీల బియ్యం, 2 తార్పాల్ పట్టలు, 2 దుప్పట్లు, నిత్యవసర వస్తువులు, 2 సెట్స్ వంట సామాగ్రి, మహానంది మండల రెడ్ క్రాస్ ప్రెసిడెంట్ తహశీల్దారు రమాదేవి చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో జోజి బాబు, మండల సొసైటీ చైర్మన్ కె.అమర్నాథ్, వైస్ చైర్మన్ వి.కమలాకర్ నాయుడు, ట్రెజరర్ సి.శ్రీనివాసులు కమిటీ సభ్యులు లాల్ మదర్, మద్దిలేటి, సత్య నారాయణ, మదన శేఖర్, పొన్నపాటి, గ్రామ పెద్దలు మహేశ్వర్ రెడ్డి, రవి అయ్యా ఇతరులు పాల్గొన్నారు.

గ్రామస్తుల ఫిర్యాదుపై విచారణ

విశాలాంధ్ర - రుద్రవరం: మండల పరిధిలోని శ్రీరంగాపురం గ్రామంలో ఉపాధి హామీ పథకంలో క్షేత్ర సహాయకునిగా విధులు నిర్వహిస్తున్న పాములేటి పై గ్రామస్తుల ఫిర్యాదు మేరకు విచారణ చేపట్టినట్లు ఉపాధి హామీ ఏపీవో ప్రతాప్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ పథకంలో భాగంగా గ్రామస్తులకు పనులు కల్పించడంపై, అర్హత కలిగిన వారికి జాబు కార్డులపై నిర్లక్ష్యం చూపుతున్నాడని గ్రామస్తులు ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. ఫిర్యాదుదారుల మేరకు గురువారం ఉపాధిహామీ పథకం అడిషనల్ ప్రాజెక్టు డైరెక్టర్ సాంబశివరావు ఫిర్యాదు దారుల మేరకు గ్రామములో విచారణ చేపట్టడం జరిగిందన్నారు.

రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

విశాలాంధ్ర - బనగానపల్లె: ఏపీ గవర్నమెంట్ స్కూల్ స్వీపర్స్ అండ్ ఆయా యూనియన్ రాష్ట్ర మహా సభలను విజయవంతం చేయాలని ఆయాల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శివ బాలకృష్ణ అన్నారు. బనగానపల్లె నియోజవర్గం ఏఐటీయుసి కార్యాలయంలో కుల్లాయి స్వామి అధ్యక్షతన ఆయాల సంఘం సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఆయాల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డి. శివ బాలకృష్ణ పాల్గొని మాట్లాడుతూ ఏలూరులో 10 న ఆయా సంఘం రాష్ట్ర మహాసభలు జరుగుతున్నాయని విధిగా ప్రతి ఒక్క ఆయా హాజరై విజయవంతం చేయాలన్నారు. ఈ సభలో ఆయాలు ఎదుర్కొంటున్న సమస్యల గురించి చర్చించడం జరుగుతుందని తెలిపారు. రామ సుబ్బమ్మ, మున్ని తదితర కార్మికులు పాల్గొన్నారు.

229 గ్రాముల వెండి పంచ విరాళం

విశాలాంధ్ర - బనగానపల్లె: మండల పరిధిలోని ప్రముఖ శైవ క్షేత్రం అయినటువంటి యాగంటి శ్రీ ఉమామహేశ్వర స్వామి దేవ స్థానమునకు మండలంలోని గని గ్రామానికి చెందిన ఎన్.శంకర్ దంపతులు 229గ్రా వెండి పంచవాళిని కార్యనిర్వహణాధికారి చంద్రుడికి అందజేయడం జరిగినది. ఈ కార్యక్రమము నందు బండి మౌళీశ్వర రెడ్డి, అర్చకులు పాల్గొనడం జరిగినది.

తాగునీటి పైప్‌లైన్‌కు మరమ్మత్తులు

విశాలాంధ్ర - కొలిమిగుండ్ల: మండలంలోని మీర్జాపురం రోడ్డులో తాగునీటి పైప్లైన్ మరమ్మతులకు గురి కావడంతో తాగునీటి సరఫరా కాలనీకి నిలిచిపోయింది. రోడ్డు పక్కన జెసిబితో కంపచెట్లను తొలగిస్తుండగా పైప్లైన్ ధ్వంసం అయింది. దీంతో సర్పంచ్ శివరాముడు ధ్వంసమైన పైపును తీసేసి, కొత్త పైపును ఏర్పాటు చేయడంతో పాటు వెల్డింగ్ వేసి పూర్తి చేశారు. మీర్జాపురం రోడ్డులోని కాలనీలకు తాగునీటి సరవరను పునరుద్ధరించారు.

ప్రణాళికతో లక్ష్యాన్ని సాధించాలి

విశాలాంధ్ర -పాణ్యం: ఉపాధ్యాయులు మంచి ప్రణాళికతో విద్యాబోధన చేసి,విద్యార్థులను అనుకున్న లక్ష్యాన్ని సాధించేటట్లు కృషి చేయాలని డీఈఓ జనార్ధన్ రెడ్డి అన్నారు.మండల పరిధిలోని నెరవాడ మెట్ట సమీపంలో గల ఏపీ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ బాలికల పాఠశాలను గురువారం డీఈఓ జనార్ధన్ రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డీఈఓ పలు అంశాలపై ప్రిన్సిపల్, ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. డిఈఓ జనార్ధన్ రెడ్డి మాట్లాడుతూ గిరిజన విద్యార్థుల భవిష్యత్తుకు ప్రతి ఒక్క టీచర్ కృషి చెయ్యాలని,విద్యార్థుల యొక్క స్థాయిని బట్టి విద్యాబోధన చేస్తే ఉత్తీర్ణత సాధించగలరన్నారు. గిరిజన గూడాలకు ఉపాధ్యాయులు వెళ్లి మోటివేషన్ చేసి విద్యార్థులను పాంశాలలో చేర్పించాలన్నారు. నాణ్య మైన భోజనం అందించాల న్నారు. ఫిజికల్ సైన్స్ టీచర్ కొరతతో ఇబ్బందులు పడకుండా రిటైర్డ్ టీచర్ శ్రీని వాసులను తీసుకోవడం జరిగిందన్నారు. ఎంఈఓ కోటయ్య, ప్రిన్సిపాల్ మేరీ సలోమి, వైస్ ప్రిన్సిపల్ శ్రీలక్ష్మి పాల్గొన్నారు.

ఎదురెదురుగా ఢీకొన్న లారీ కారు.. ఒకరు మృతి

విశాలాంధ్ర - కొలిమిగుండ్ల: ఎదురెదురుగా లారీ కారు ఢీకొన్న ప్రమాదంలో కారులోని వ్యక్తి మృతి చెందిన ఘటన మండలంలోని బెలుం గ్రామ సమీపంలో గురువారం రాత్రి చోటు చేసుకుంది. వివరాల మేరకు బెలుం గ్రామ సమీపంలోని మలుపు వద్ద ఎదు రెదురుగా రెండు వాహనాలు ఢీకొనడంతో గురు ప్రసాద్ (25) మృతి చెందాడు. ప్రకాశం జిల్లా ద్వారకాచెర్ల గ్రామానికి చెందిన గురు ప్రసాద్ అవుకు మండలం రామాపురంలో జరిగే వివాహ వేడుకలకు హాజరయ్యేందుకు వచ్చాడు. గురు ప్రసాద్ నలుగురు స్నేహితులతో కలిసి కారులో బెలుం గ్రామానికి వచ్చి తిరిగి వెళ్తుండగా లారీ కారు ఢీ కొన్నాయి. ప్రమాదంలో గురు ప్రసాద్ అక్కడికక్కడే మృతిచెందగా అరవింద్ తీవ్రంగా గాయపడ్డాడు. కారులోని ముగ్గురు స్వల్ప గాయాలతో బయట పడ్డారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పోలీసులు అవుకు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి, కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

ఇచ్చిన హామీలు అమలు చేయాలి : ఏఐఎస్ఎఫ్

విశాలాంధ్ర - నంద్యాల అర్బన్ : ఎన్నికల సమయంలో యువగలం పాదయాత్రలో టిడిపి ప్రభుత్వం విద్యారంగానికి ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని ఏఐఎస్ఎఫ్ నంద్యాల జిల్లా కార్యదర్శి ధనుంజయ్, నంద్యాల పట్టణ సిపిఐ కార్యదర్శి ప్రసాద్ లు కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం స్థానిక సిపిఐ కార్యాలయం నందు ఏఐఎస్ఎఫ్ నంద్యాల పట్టణ నూతన కమిటీ సమావేశం తరుణ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా విద్యా రంగంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలన్నారు. ప్రధానంగా విద్యార్థుల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా, శాస్త్రీయ విద్యా విధానమే లక్ష్యంగా పనిచేస్తున్న ఏకైక విద్యార్థి సంఘం దేశంలోనే మొట్టమొదటి విద్యార్థి సంఘం ఏఐఎస్ఎఫ్ అని వారు కొనియాడారు. వసతి గృహాల్లో మౌలిక సదుపాయాలు కల్పన కోసం నిధులు విడుదల చేస్తామని, మెస్సు కాస్మటిక్ చార్జీలను పెంచుతామని ఇలా అనేక రకాల హామీలను నారా లోకేష్ యువగలం పాదయాత్రలో ఇవ్వడం జరిగిందని వారన్నారు. తక్షణమే కూటమి ప్రభుత్వం పరిశీలించి యువగలం పాదయాత్రలో నారా లోకేష్ విద్యారంగానికి ఇచ్చినటువంటి హామీలను అమలు చేసి విద్యారంగాన్ని అభివృద్ధి పథంలో నడపాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. సమావేశ అనంతరం ఏఐఎస్ఎఫ్ నంద్యాల పట్టణ నూతన కమిటీని ఏకగ్రీవ ఎన్నుకున్నారు. అధ్యక్ష, కార్యదర్శులుగా సంతోష్, తరుణ్‌లతో పాటు 11 మంది విద్యార్థి నాయకులతో ఏఐఎస్ఎఫ్ నంద్యాల పట్టణ నూతన కార్యవర్గాన్ని ఎన్నిక చేయడం జరిగిందని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ధనుంజయ్ వివరించారు. ఈ సమావేశంలో వివిధ కాలేజీల విద్యార్థులు పాల్గొన్నారు.

కలెక్టర్ కార్యాలయం ముందు జరిగే ధర్నాను జయప్రదం చేయండి

విశాలాంధ్ర - నందికొట్కూరు: రాష్ట్రవ్యాప్తంగా భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఈ నెల 11న కలెక్టర్ కార్యాలయం ముందు జరిగే ధర్నాను జయప్రదం చేయాలని ఏఐటియుసి నంద్యాల జిల్లా అధ్యక్షులు రఘురాం మూర్తి పిలుపునిచ్చారు. గురువారం పట్టణం నందు తాపీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో కరపత్రాలు విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా తాపీ వర్కర్ నాయకులు అబ్దుల్ మున్ అబ్దుల్ సలాం, వి.రఘురాం మూర్తి మాట్లాడుతూ రాష్ట్రంలో భవన నిర్మాణ కార్మికుల పరిస్థితి పెనంపై నుండి పొయ్యిలో పడినట్లుగా చందగా ఉందన్నారు. గత జగన్ ప్రభుత్వం భవన నిర్మాణ కార్మిక సంక్షేమ చట్టం 1996 అడ్డం పెట్టుకొని వెల్ఫేర్ బోర్డు పేరుతో నిర్మాణ యాజమానులు ప్రభుత్వ సంస్థల నుండి కోట్ల రూపాయలు వసూలు చేసుకున్న జగన్ సొంత ప్రయోజనాలకు వాడుకున్నారు తప్ప కార్మికులకు ఒక రూపాయి కూడా ఆర్థిక సహాయం చేయలేదన్నారు. ఎన్నికల సమయంలో కూటమి ప్రభుత్వం గెలిస్తే ఇసుక పాలసీని మారుస్తామని అందరికీ ఇసుక ఉచితంగా ఇస్తామని సంక్షేమ బోర్డును పునఃప్రారంభించి భవన నిర్మాణ కార్మికులను ఆదుకుంటామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. కొత్త ఇసుక పాలసీని పెట్టి అందరికీ ఇసుక ఉచితమే అంటూ ప్రకటించి ఆచరణలో చూసినప్పుడు ఇసుక ఉచితంగా రావడం లేదున్నారు.ప్రభుత్వం తక్షణమే సంక్షేమ బోర్డు పునరుద్దరణ చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తాపీ వర్కర్స్ నాయకులు ఎస్. రాహంతుల్లా, స్టార్ వల్లి, బి. అయూబ్, అబ్దుల్ కలీల్, బి. మధు తదితరులు పాల్గొన్నారు.

నేడు మహిళా స్వశక్తి సంఘాలు, సమాఖ్యాలతో ముఖాముఖి

విశాలాంధ్ర - ఆత్మకూరు టౌన్: పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ మెప్మా ఆధ్వర్యంలో నేడు శుక్రవారం పట్టణంలోని మార్కెట్ యార్డు నందు ఉదయం 10 గంటలకు శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డితో మహిళా స్వశక్తి సంఘాలు, సమాఖ్యాల తో ముఖాముఖి సమావేశం నిర్వహించడం జరిగింది. పట్టణంలోని అన్ని పొదుపు సంఘాల సభ్యులు, ఎన్డీయే కూటమి శ్రేణులు హాజరు కావాలని తెలిపారు.

క్యాన్సర్ పరీక్షలు చేయించుకోవాలి

విశాలాంధ్ర - రుద్రవరం: 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరు క్యాన్సర్ పరీక్షలు చేయించుకోవాలని నరసాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ బాబు, ఆలమూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ అమర్నాథ్ రెడ్డి తెలిపారు. గురువారం జాతీయ క్యాన్సర్ అవగాహన దినోత్సవం సందర్భంగా నరసాపురం గ్రామంలోని డాక్టర్ బాబు ఆధ్వర్యంలోమార్తోమా ఇంగ్లీష్ మీడియం పాఠశాల, ప్రాథమిక పాఠశాలలో ని విద్యార్థులతో గ్రామంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఆలమూరు గ్రామంలోని ఎంపీపీ పాఠశాల విద్యార్థులతో ఆరోగ్య కేంద్రం డాక్టర్ అమర్నాథరెడ్డి ఆధ్వర్యంలో సిబ్బంది గ్రామంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పొగ తాగడం వల్ల, గుట్కాలు నమలడం వల్ల, క్యాన్సర్ వస్తుందన్నారు. క్యాన్సర్‌ను ముందస్తుగా పరీక్షలు చేయించుకోవడం వల్ల క్యాన్సర్ నుంచి రక్షణ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్య సిబ్బంది ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

ముందస్తు పరీక్షలతో క్యాన్సర్‌ను నివారించవచ్చు

విశాలాంధ్ర -అవుకు: క్యాన్సర్ వాదిని ముందస్తు పరీక్షల ద్వారా నివారించవచ్చు అని ఉప్పలపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ వినోద్ కుమార్, డాక్టర్ యమున, డాక్టర్ నవీన్‌లు అన్నారు. జాతీయ క్యాన్సర్ నివారణ కార్యక్రమంలో భాగంగా క్యాన్సర్ నివారణపై తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి అవుకు పట్టణమునందు ఉప్పలపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ వినోద్ కుమార్, డాక్టర్ యమున, డాక్టర్ నవీన్, వైద్య సిబ్బంది, ఐటిఐ కాలేజీ విద్యార్థులతో గురువారం అవగాహన ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు మాట్లాడుతూ, ప్రస్తుత సమాజంలో క్యాన్సర్ వ్యాధి చాప కింద నీరుల వ్యాప్తి చెందుతుందని, దీని నివారణకు ముందస్తు పరీక్షలు మార్గమని అన్నారు. మండల వ్యాప్తంగా ప్రతి సచివాలయం నందు క్యాన్సర్ వ్యాధి పైన సర్వే నిర్వహించడం జరుగుతుందన్నారు. మహిళలను రొమ్ము క్యాన్సర్ గర్భాశయ క్యాన్సర్, నోటి క్యాన్సర్లతో ఎక్కువమంది బాధపడుతున్నట్లు గుర్తించడం జరిగిందని అన్నారు. వైద్య సిబ్బంది గ్రామాలలోని ప్రతి ఇంటికి వెళ్లి సర్వే చేపడతారని అన్నారు. ప్రజలందరూ వైద్య సిబ్బంది సర్వేకు వచ్చినప్పుడు సహకరించాలని కోరారు. దీర్ఘకాలిక వ్యాధుల పట్ల సర్వే నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప్పలపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది, ఐటిఐ విద్యార్థులు పాల్గొన్నారు.

రాజకీయ కక్షతోనే కేసులు

కేసులకు భయపడేది లేదు ● ఎమ్మెల్సీ ఇషాక్ భాష

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : స్థానిక కటో పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎమ్మెల్సీ ఇషాక్ భాషపై కేసు నమోదయింది. కోర్టు ఆదేశాల మేరకు ఒకట పట్టణ పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ ఇషాక్ బాష విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ రాజకీయ కక్షతోనే తనపై కేసు పడిందని, కేసులకు బెదిరేదిలేదని, కోర్టు ద్వారానే ఎదుర్కొంటామని వివరించారు. ఇందుకు సంబందించిన కేసు వివరాలిలా ఉన్నాయి. 2013 సంవత్సరం నంద్యాల గాంధీ చౌక్ వద్ద నిర్మిస్తున్న గాంధీ టవర్స్ అపార్ట్మెంట్ యందు ఎమ్మెల్సీ ఇషాక్ బాషాను కాలర్ పట్టుకుని డబ్బులు డిమాండ్ చేశాడంటూ ఎస్పీ సలాం, రహమాన్, అమీర్ భాష, కరిముల్లాపై ఎమ్మెల్సి ఇషాక్ బాష ఫిర్యాదు చేశారు. 2022 సంవత్సరంలో ఫిర్యాది ఇషాక్ బాష ఇచ్చిన ఫిర్యాదును కొట్టివేస్తూ కోర్టు తీర్పు ఇచ్చింది. అనంతరం తమపై 2013 సంవత్సరంలో తప్పుడు కేసు పెట్టాడని కోర్టును ఆశ్రయించి 2022 సంవత్సరంలో ఇషాక్ బాషా అతని వియ్యంకుడు రసూల్ ఖాన్, కరీం భాయ్, అబ్దుల్ రజాక్, అప్పటి వన్ టౌన్ ఎస్ఐ మంజునాథ్ పై కేసు ఫైల్ చేయాలని కోర్టు ఆదేశించిందని రెండు సంవత్సరాల తర్వాత 2024 సంవత్సరం నవంబర్ నెలలో కేసు ఫైల్స్ జరిగిందన్నారు.

అభివృద్ధి అంటే టీడీపీతోనే : ఎమ్మెల్యే

విశాలాంధ్ర -గడివేముల : రాష్ట్రంలో అభివృద్ధి అంటే టీడీపీ తోనే సాధ్యం అని పాణ్యం గౌరు చరితారెడ్డి అన్నారు. మండల పరిధిలోని మంచాలకట్ట, బుజునూరు గ్రామాలలో గ్రామ సచివాలయం,రైతు భరోసా కేంద్రం, హెల్త్ సెంటర్ నూతన భవనాలను పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత్ర రెడ్డి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం మంచాలకట్ట, గని, గడివేముల గ్రామ సచివాలయాలకూ సంబందించిన నూతన ట్రాక్టర్లకు పూజ నిర్వహించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత మాట్లాడుతూ రాష్ట్రంలో ఎక్కడైనా అభివృద్ధి చేయాలంటే టిడిపితోనే సాధ్యమన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన కొద్ది నెలలకే ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ప్రజలకు అందిస్తున్నామన్నారు. ఎన్నికల హామీల్లో భాగంగా అవ్వ తాతలకు నాలుగువేలు పింఛన్ పంపిణి చేశామన్నారు. దాదాపు మూడు టీఎంసీల నీళ్లు నిలువ ఉండే అలుగునూర్ రిజర్వాయర్ దెబ్బతిన్న భాగం పునర్నిర్మాణం కోసం నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి పరిశీలించి ఎస్టిమేషన్ వేశారన్నారు. త్వరలో టెండర్లకు పిలిచి దెబ్బతిన్న భాగంలో నాణ్యత లోపం లేకుండా నిర్మాణం చేపడతామన్నారు. గడివేముల మండల కేంద్రంలో బైపాస్ రోడ్డు నిర్మాణం చేపడతామన్నారు. సీఎం చంద్రబాబు చెప్పినట్లే దీపావళికి ఉచిత సిలిండర్ల పంపిణి చేశామన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ వెంకటరమణ, ఎంపీడీఓ వాసుదేవగుప్తా, ఈఓఆర్డి మహీందర్ రెడ్డి, ఇంచార్జ్ పంచాయతీ సెక్రటరీ అంకన్న, టీడీపీ నాయకులు మాజీ ఎంపీపీ వంగల శ్రీనివాసరెడ్డి, మురళీధర్ రెడ్డి, మండల కన్వీనర్ దేశం సత్యనారాయణ రెడ్డి, గని హర్షవంట రాంచంద్ర రెడ్డి, గ్రంధివేముల రామ్మోహన్ రెడ్డి, దుర్వేసి కిట్టు యాదవ్, బొల్లవరం సుభద్రమ్మ, పెసరవాయి ఒడ్డు లక్ష్మిదేవి, బిలకల గూడూరు మాజీ సర్పంచ్ సుదర్శన్ రెడ్డి,ప్రకాష్ రెడ్డి, దేశం నారాయణ రెడ్డి, హునా నాయక్ పాల్గొన్నారు.

అప్పుల బాధతో వ్యక్తి ఆత్మహత్య

విశాలాంధ్ర - ఆత్మకూరు టౌన్: పట్టణంలోని గరీబ్ నగర్ కాలనీలో నివాసం ఉంటున్న మహబూబ్ బాష వ్యక్తి అప్పులు ఎక్కువ కావడంతో రాత్రి సమయంలో తన ఇంట్లోనే చిరతో ఫ్యానుకు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకోవడం జరిగింది. కుటుంబ సభ్యులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో మహబూబ్ బాష మృతదేహాన్ని ప్రభుత్వ వైద్యశాలకు తరలించి పోస్టుమార్టం నిర్వహించి మృతుని బంధువులకు మృతదేహాన్ని అప్పగించారు. కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

33శాతం రిజర్వేషన్ కల్పించాలి

విశాలాంధ్ర - డోన్ రూరల్: మహిళలకు 33 శాతం రిజర్వేషన్ బిల్లును ప్రవేశ పెట్టాలని ఆంధ్రప్రదేశ్ మహిళా సమైక్య నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరిగా వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ మహిళా సమైక్య అధ్యక్షురాలు షమీం బేగం మాట్లాడుతూ మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు బిల్లునుకల్పించాలని నవంబర్‌లో జరిగే పార్లమెంటు సమావేశాలలో బిల్లునుకల్పించాలని 33 శాతం రిజర్వేషన్లు బిల్లును అంశాన్ని చట్టసభల్లో మాట్లాడాలని వారు కోరారు. అనేక సంవత్సరాల నుంచి పోరాటం చేస్తున్న మహి ళలకు 33శాతం రిజర్వేషన్లు కల్పించడంలో ప్రభుత్వాలు విఫల మవు తున్నాయని వారన్నారు. పార్లమెంటు సమావేశాల్లో ఈ అంశాన్ని లేవ నెత్తి మాట్లాడాలనిమహిళలకు 33శాతం రిజర్వేషన్ కల్పించాలన్నారు. తెలిపారు. పి.మాధవి షబానా మాధవి లత పాల్గొన్నారు.

మంత్రిని కలిసిన ఎమ్మెల్యే కేఈ

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్‌ను పత్తికొండ ఎమ్మెల్యే కేఈ శ్యాంబాబు, నూతనంగా టీటీడీ బోర్డు మెంబర్‌గా నియమితులైన మల్లెల రాజశేఖర్ గౌడ్ మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సమావేశంలో పలు అభివృద్ధి పనులపై వారు చర్చించారు. నియోజకవర్గ అభివృద్ధి, మైనార్టీ సంక్షేమం కోసం అనేక సంక్షేమ పథకాలపై చర్చించారు. టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్, కుమ్మరి శాలివాహన ఫెడరేషన్ మాజీ చైర్మన్ తుగ్గలి నాగేంద్ర, నాగభూషణం రెడ్డి, అడ్వకేట్ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఆర్యవైశ్య యువజన సంఘం కమిటీ మెంబర్‌గా అభిలాష్

విశాలాంధ్ర - కోవెలకుంట్ల : మండల కేంద్రమైన కోవెలకుంట్ల నందు నివాసముంటున్న కర్నాటి అభిలాష్ తెలుగుదేశం పార్టీ కార్యక్రమాలలో చురుగ్గా పాల్గొంటూ పార్టీ కోసం అహర్నిశలు పాటు పడి పార్టీ గెలుపు కోసం కృషి చేసే దానికి ఎంతో కష్టపడ్డాడని వీటిని గమనించిన టంగుటూరి శీనయ్య మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లడంతో ఆయన రాష్ట్ర అధిష్టానం దృష్టికి తీసుకువెళ్లి కర్నాటి అభిలాష్‌కు రాష్ట్ర ఆర్యవైశ్య యువజన సంఘం కమిటీ మెంబర్‌గా నియమించినట్లు కర్నాటి అభిలాష్ తెలిపారు. తనపై నమ్మకం ఉంచి ఇంతటి బాధ్యతని అప్పగించిన టీడీపీకి మరిన్ని సేవలు అందించడానికి పాల్పడుతానని తెలిపారు. తనకు ఇంత అవకాశం రావడానికి కారణమైన ఎమ్మెల్యే జనార్దన్ రెడ్డికి టంగుటూరి సీనయ్యకు ఎల్లవేళలా రుణపడి ఉంటానని అన్నారు. అభిలాష్‌కు ఇంతటి నుంచి అవకాశం ఇచ్చిన టీడీపీకి అభిలాష్ ఫ్రెండ్స్ హర్షం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు.

రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీశైలంపర్యటన

ఏర్పాట్లను పరిశీలిస్తున్న జాయింట్ కలెక్టర్, ఏఎస్ఎల్ అధికారులు

విశాలాంధ్ర - శ్రీశైలం: శ్రీశైల మహా క్షేత్రంలో సీఎం చంద్రబాబు నాయుడు పర్యటన దృష్టిలో ఉంచుకొని అధికారులు చేస్తున్న ఏర్పాట్లను విష్ణు చరణ్ ఏఎస్ఎల్ అధికారుల బృందం పాతాళగంగ బోటింగ్ పాయింట్ రోప్ వే మరియు ఆలయ పరిసర ప్రాంతాలను సీఎం వర్యటన అదృష్ట చేస్తున్న ఏర్పాటులను జాయింట్ కలెక్టర్ అధికారులు పరిశీలించారు సీఎం పర్యటనలో ఎటువంటి ఇబ్బందులు ఎత్తకుండా ఉండేలాగా అన్ని చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ విష్ణు చరణ్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్, ఏఎస్ఎల్ అధికారులు ఆలయ కార్యనిర్వహణ అధికారి ప్రముఖ అధికారులు పాల్గొన్నారు. 9వ తేదీన సీప్లైన్ ట్రయల్ రన్ ప్రారంభోత్సవానికి వస్తున్న సీఎం పర్యటన విజయవంతం చేసేందుకు అధికారులందరూ పర్యటన పనుల్లో నిమగ్నమై ఉన్నారు.

హత్య కేసులో ముద్దాయికి జీవిత ఖైదు

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : భార్య మీద అనుమానంతో గొడ్డలితో దాడి చేసి హతమార్చిన ముద్దాయికి గురువారం ఆళ్లగడ్డ ఐదవ అదనపు జిల్లా జడ్జి ఆర్విఎస్ మురళీకృష్ణ యావజీవ కారగార శిక్షతో పాటు వేయి రూపాయల జరిమానాను విధించినారు. వివరాల్లోకి వెళితే దొర్నిపాడు మండలం డబ్ల్యూ.గోవిందిన్నె గ్రామానికి చెందిన చిలంకూరు పుల్లయ్య 2022 ఏప్రిల్ 8న భార్యపైన అనుమానంతో గొడ్డలితో దాడి చేసి ఆమె మృతికి కారణమైనాడు. చిలంకూరు పుల్లయ్యపై అప్పటి దొర్నిపాడు పోలీసులు కేసు నమోదు చేశారు. సదరు కేసుపై జిల్లా ఎస్పీ అదిరాజ్ సింగ్ రాణా, డిజిపి ద్వారకా తిరుమలరావు ఆదేశాల మేరకు ఆళ్లగడ్డ డిఎస్పి రవికుమార్ పర్యవేక్షణలో రూరల్ సీఐ కంబగిరి రాముడు, దొర్నిపాడు ఎస్సై వెంకటేష్ ఆధ్వర్యంలో దొర్నిపాడు పోలీసులు సరైన సాక్షాధారాలతో నిరూపించగ సదరు కేసుకు సంబంధించి ఐదవ అదనపు జిల్లా కోర్టు జడ్జి ఆర్విఎస్ మురళి కృష్ణ ముద్దాయికి యావజ్జీవ కారగారంతో పాటుగా వెయ్యి రూపాయలు జరిమానాను విధించారు. నిందితులకు జైలు శిక్ష పడే విధంగా చర్యలు తీసుకున్న పోలీసు అధికారులు, కోర్టు మానిటరింగ్ సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించారు. ట్రైల్ కేసుల ప్రత్యేక పర్యవేక్షణ సత్ఫలితాలు ఇస్తున్నాయని ఎస్పీ అన్నారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

విశాలాంధ్ర కర్నూలు
www.visalaandhra.com
కర్నూలు, శుక్రవారం 08, నవంబర్ 2024

26న రైతు, కార్మిక సంఘాల మహాప్రదర్శన ధర్నా

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న రైతు కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ 10 కేంద్ర కార్మిక సంఘాలు, కిసాన్ సంయుక్త మోర్చా రైతు సంఘాలు ఈనెల 26న తలపెట్టిన దేశవ్యాప్త మహా ప్రదర్శనలు, ధర్నాలను జయప్రదం చేయాలని కార్మిక, రైతుసంఘం నాయకులు పిలుపు నిచ్చారు. గురువారం ఏఐటీయూసీ జిల్లా కార్యాలయంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె.రామకృష్ణ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ఏఐటీయూసీ, సిఐటియు, టియుసిసి, ఐఎన్టియుసి, కార్మిక సంఘాలు సీపీఐ ,సిపిఎం రైతు సంఘాలు, రైతు కూలి సంఘాలు, వ్యవసాయ కార్మిక సంఘాల నాయకులు హాజరు కావడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.మునెప్ప, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.అంజిబాబులు మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రైతాంగ ఉద్యమ సందర్భంగా నల్ల చట్టాలను వెనక్కి తీసుకుంటానని, రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించే చట్టాన్ని తీసుకువస్తామని, స్వామినాథన్ సిఫారసులను అమలు చేస్తామని మాట చెప్పి విస్మరించారని వారు విమర్శించారు. అలాగే కార్మిక వర్గం అనేక పోరాటాలు అశేష త్యాగాలు చేసి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను బిజెపి ప్రభుత్వం పెట్టుబడిదారులకు కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా 4 లేబర్ కోడులు తీసుకొచ్చి కార్మిక హక్కులను కాల రాస్తుందన్నారు. ప్రైవేటీకరణ పేరుతో ప్రభుత్వ రంగ సంస్థలను దేశ సంపదను అదాని, అంబానీలకు దోచి పెడుతుందన్నారు. ఈ నెల 26న కేంద్ర కార్మిక సంఘాలు, రైతు కార్మిక సంఘాలు తలపెట్టిన కార్యక్రమాన్ని జిల్లాలో విజయవంతం చేయాలన్నారు. ఏఐటీయూసీ నగర ఉపకార్యదర్శి రామాంజనేయులు. ఈశ్వర్, డిసి రెహమాన్, నల్లన్న, సిఐటియు జిల్లా అధ్యక్షులు పిఎస్ రాధాకృష్ణ, విజయ్, ఐఎన్టియుసి జిల్లా కార్యదర్శి బతకన్న, టియుసిసి జిల్లా నాయకులు తిరుపాలు, వెంకటస్వామి, అర్లప్ప, రాజు, రైతు సంఘం జిల్లా నాయకులు డి శ్రీనివాసరావు, జి సురేంద్ర పాల్గొన్నారు.

యూరేనియం తవ్వకాలు తక్షణమే ఆపాలి : ప్రజాసంఘాల ఐక్యవేదిక

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు: యురేనియం తవ్వకాలు తక్షణమే ఆపాలని ప్రజాసంఘాల ఐక్యవేదిక నాయకులు డిమాండ్ చేశారు. గురువారం సీఆర్ భవన్‌లో ప్రజా సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో యురేనియం తవ్వకాలపై సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు సీపీఐ నగర కార్యదర్శి పి.రామకృష్ణారెడ్డి అధ్యక్షత వహించగా యురేనియం ప్రజలపై దాని ప్రభావం అనే అంశంపైన సదస్సుకి ముఖ్య అతిథిగా హాజరైన రవీంద్రశర్మ పాల్గొని మాట్లాడుతూ యురేనియం భూమిలో ఉన్నంత కాలం ప్రజలకు ఎలాంటి హాని జరగదని వాటిని వెలికి తీసే కార్యక్రమం చేస్తే మాత్రం చుట్టుపక్కల దాదాపు 100 కిలోమీటర్ల మేర దాని ప్రభావం ఉంటుందన్నారు. దేవనకొండ మండలంలోని కప్పట్రాళ్ల, పి.కోటకొండ, జిల్లెడుబుడకల, బేతపల్లె, చెల్లెలిచెలిమల, బంటుపల్లి, వెంకటాపురం, గుడుమురాళ్ళ, గుండ్లకొండ, కరివేముల, దేవనకొండ గ్రామాల చుట్టుపక్కల యురేనియం తవ్వకాల కోసం 68 బోర్లకు పర్మిషన్ ఇచ్చిన ఫారెస్ట్ అధికారులు దేవుని గుడి కోసం కరెంట్ పోల్స్ రోడ్లు వేసుకుంటాము అని గ్రామ ప్రజలు అడిగితే మాత్రం పర్మిషన్ ఇవ్వడం లేదన్నారు. ప్రజలు జీవితాలను నాశనం చేసే యురేనియం తవ్వకాలకు మాత్రం నిమిషాలలోనే పరిమిషన్ ఇవ్వడం చాలా బాధాకరమన్నారు. యురేనియం తవ్వకాలు చేయడం లేదని కలెక్టర్ నోటి మాట కాకుండా ప్రభుత్వ ఉత్తర్వులు జారీ చేయాలన్నారు. జిల్లా ఎస్పీ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్న, తప్పుడు ప్రచారం చేస్తున్న సోషల్ మీడియాపైన, మీడియా విలేకరులపైన, ప్రజలపై కేసులు పెడతామని బెదిరించే బదులు ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న యురేనియం తవ్వకాలను ఆపివేసే దాంట్లో చిత్తశుద్ధితో పని చేయాలన్నారు. ప్రజల బాగోగుల కోసం పని చేస్తున్నామన్న విషయం మర్చిపోవద్దన్నారు. మండలంలో ఫ్యాక్షన్ గొడవలతో అట్టుడికినటువంటి గ్రామాలన్నీ కూడా ఈ మధ్యనే హంద్రీనీవా కాలువ ద్వారా పారుతున్న నీళ్లతో రెండు పంటలు పండించుకొని కుటుంబ సభ్యులందరూ సంతోషంగా జీవిస్తున్నారని ఇలాంటి తరుణంలో ఒక్కసారిగా ఉలిక్కిపడే విధంగా విడుదలాంటి వార్త విన్న ప్రజలందరూ కూడా భయభ్రాంతులకు గురవుతుంద న్నారు. అధికార, ప్రతిపక్ష పార్టీలు ఏకమై ఈ తవ్వకాల ఉత్తరంలు రద్దు చేసేంతవరకు అన్ని పార్టీలు కలిసికట్టుగా పని చేయాలని ఈ సదస్సు సందర్భంగా పిలుపునిచ్చారు. సోమవారం రోజు ఉదయం 10 గంటలకు కలెక్టర్ కార్యాలయం దగ్గర పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం చేపట్టాలని తీర్మానం చేయడం జరిగింది. ఈ సదస్సుకు ప్రజా సంఘాల నాయకులు జన విజ్ఞాన వేదిక జిల్లా కార్యదర్శి ప్రతాపరెడ్డి, మంజూర్ భాష, శివ శంకర్, ప్రజా సంఘాల ఐక్యవేదిక కన్వీనర్ బి రామకృష్ణారెడ్డి, చేతి వృత్తిదారుల సంఘం రాష్ట్ర కన్వీనర్ కే రామాంజనేయులు, ఎస్‌యూసీఐ జిల్లా కార్యదర్శి నాగన్న, రైతు కూలీ సంఘం నాయకులు సుంకన్న, పిటిపి నాయకులు శ్రీనివాసరావు, ఎస్‌డిపిఐ నాయకులు చాంద్ బాష, రాయలసీమ విద్యావంతుల వేదిక కోకన్వీనర్ భాస్కర్ రెడ్డి, పౌర హక్కుల సంఘం జిల్లా కార్యదర్శి అల్లా బకాష్, విరసం నాయకులు పాణి, కప్పట్రాళ్ల గ్రామ ప్రజలు ఈ సదస్సులో పాల్గొన్నారు.

అక్రమంగా తరలిస్తున్న ఇసుక మాఫియాను అరికట్టాలి : సీపీఐ

విశాలాంధ్ర - కోడుమూరు : రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఉచిత ఇసుక విధానాన్ని కొందరు ధనార్జనే ధ్యేయంగా, అక్రమంగా ఇతర ప్రాంతాలకు ఇసుకను తరలిస్తూ చేస్తున్న ఇసుక మాఫియాను అరికట్టాలని సిపిఐ నాయకులు డిమాండ్ చేశారు. కోడుమూరు హంద్రినది తీర ప్రాంతంలోని మంచినీటి పథకాల వద్ద ఇసుక వ్యాపారస్తులు యదేచ్ఛగా ఇసుకను తరలిస్తూ చేస్తున్న ఇసుక దందా వలన వేసవికాలంలో మంచినీటి ఎద్దడి తలెత్తే ప్రమాదం ఉందని,జిల్లా ఉన్నతాధికారులు ఇక్కడ జరుగుతున్న ఇసుక అక్రమ వ్యాపారంపై రెవెన్యూ, పోలీసు అధికారుల పర్యవేక్షణలో నిఘా పెంచి,తక్షణమే ఇసుక మాఫియాను అరికట్టాలని వారు అధికారులను కోరారు. ఈ మేరకు గురువారం సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక పాత బస్టాండ్ సెంటర్ వద్ద సిపిఐ నాయకులు, కార్యకర్తలతో కలిసి రాస్తారోకో కార్యక్రమాన్ని నిర్వహించి, పట్టణ శివారులోని హంద్రీనదిలో అక్రమ ఇసుక రవాణాను అరికట్టాలని కోరుతూ పెద్దఎత్తున నినాదాలు చేశారు. ఏఐటీయూసీ మండల కార్యదర్శి ఎం చిన్న రాముడు అధ్యక్షత వహించిన కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బి.కృష్ణ సిపిఐ మండల కార్యదర్శి,బి రాజులు మాట్లాడుతూ కోడుమూరు పట్టణ ప్రజలకు, చుట్టుముట్టు గ్రామాల్లోని ప్రజలకు వేసవికాలం వచ్చిందంటే తాగునీటి సమస్య పెరిగి, తాగడానికి నీరు దొరకక ప్రజలందరూ అనేక అవస్థలు పడుతున్నారని పేర్కొన్నారు.గత 20ఏళ్ళుగా ప్రతియేటా వేసవిలో కోడుమూరులో ఉన్న మహిళలు, ప్రజలు, అన్ని పార్టీల నాయకులు తాగునీటి సమస్య పరిష్కారం కోసం, ధర్నాలు, రాస్తారోకోలు, నిరాహార దీక్షలు, బందులు నిర్వహిస్తూ గంటల తరబడి రోడ్డు మీదకు చేరి నీటి కోసం ఉద్యమాలు కొనసాగించిన పరిస్థితులున్నాయని గుర్తు చేశారు.కూటమి ప్రభుత్వం ఉచిత ఇసుకను ప్రవేశపెట్టడం మంచిదేనని, కొంతమంది ఇసుకాసురులు నిబంధనలను అనుకూలంగా చేసుకొని, వందలకొద్దీ ట్రాక్టర్ల ద్వారా రాత్రిపగలు తేడా లేకుండా,ఎక్కడపడితే అక్కడ హంద్రీ పరివాహక గ్రామాలైన వర్కూరు, కోడుమూరు, గోరంట్ల, ముడుమలగుర్తి తదితర గ్రామాల నుండి అక్రమంగా ఇసుకను తరలించి స్టాక్ పాయింట్ చేసుకుని గూడూరు, కర్నూలు, హైదరాబాద్, వెల్దుర్తి, డోన్, బెంగళూరు, పత్తికొండ, ఆలూరు, బళ్లారి వంటి అనేక ప్రాంతాలకు తరలిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కోడుమూరు హంద్రీ నదిలో ఇసుక లేకపోతే,భవిష్యత్తులో తాగడానికి మంచినీళ్లు కూడా దొరకకుండా, నీటి సమస్య తీవ్రంగా ఉంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో సిపిఐ సీనియర్ నాయకులు బి.మునిస్వామి, హమాలీ కార్మికులు సుంకన్న, శివుడు, చిన్న బజారి, మద్ది, సాయి, రమేష్, ఆటో కార్మికులు, ఇతర ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

బెల్ట్ షాపులు అరికట్టడంలో వైఫల్యం : సీపీఐ

విశాలాంధ్ర - ఎమ్మిగనూరు: నియోజవర్గంలో విచ్చలవిడిగా ఏర్పడిన బెల్ట్ షాపులను అరికట్టడంలో ఎక్సైజ్ అధికారులు వైఫల్యం చెందారని గురువారం సీపీఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఎక్సైజ్ కార్యాలయం ముందు ఎక్సైజ్ అధికారులకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ నిరసన తెలిపారు. అనంతరం సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు జి.రంగన్న మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలో వచ్చిన తర్వాత నూతన మద్యం పాలసీ ద్వారా మద్యం దుకాణాలు పట్టణం, గ్రామం, వీధి, వాడ అనే తేడా లేకుండా విచ్చలవిడిగా బెల్ట్ షాపులలో 24 గంటలు మద్యాన్ని అధిక ధరలకు విక్రయిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇదేవిధంగా కొనసాగితే రానున్న రోజుల్లో మందు బాబులకు తాగడానికి డబ్బులు లేకపోతే భార్య, తల్లి పుస్తెలను అమ్మి, తాగే పరిస్థితి వస్తుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అక్రమంగా ఏర్పాటు చేసిన బెల్ట్ షాపుల వైపు ఎక్సైజ్ అధికారులు కనీసం కన్నెత్తి చూడకుండా ఉండడంతో ఎక్సైజ్ అధికారుల మీద ప్రజలు విశ్వాసం కోల్పో యారని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రతి సమావేశం లోను బెల్ట్ షాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పిన విషయాన్ని సిపిఐ నాయకులు గుర్తు చేశారు. మొన్నటి రోజున నందవరంలో నిర్వహించిన బెల్ట్ షాపును వ్యతిరేకించి, మూసివే యాలని ఆగ్రహించిన కూటమి నేత గురురాజ రావును సిపిఐ పార్టీ తరఫున ప్రత్యేక అభినందనలు తెలిపారు. నియోజకవర్గ శాసన సభ్యులు బివి జయ నాగేశ్వర రెడ్డి విలేకరుల సమావేశం నిర్వహించి నియోజకవర్గంలో ఎక్కడైనా బెల్ట్ షాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని చెప్తే బాగుంటుందని సిపిఐ నాయకులు కోరారు. ఇప్పటికైనా ఎక్సైజ్ శాఖ అధికారులు మొద్దు నిద్ర మాని ఎక్కడైతే బెల్ట్ షాపులు నిర్వహిస్తున్నారో, వాటిని ఎత్తివేసి నిర్వాహకులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో సిపిఐ ఆధ్వర్యంలో జిల్లా ఎక్సైజ్ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు. అనంతరం సీఐ కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి సమీవుల్లా, బజారి, దాదా వలి, కెసి.జబ్బర్, మాలిక్, తిమ్మగురుడు, వీరేష్, మల్లికార్జున గౌడ్, విజయేంద్ర, రామాంజనేయులు, కాజా, లక్ష్మన్న, నరసింహ గౌడ్, వీరాంజిగౌడ్, ఖాదర్, సమీర్, గోపాల్, రాజు, సుంకన్న, యూనుస్, శ్రీరాములు, రవి, మధు తదితరులు పాల్గొన్నారు.

అగ్రిగోల్డ్ ఏజెంట్ ఆత్మహత్య

విశాలాంధ్ర - కర్నూలు : నగరానికి చెందిన వి.వెంకటరమరాజు గురువారం ఆత్మహత్య చేసుకున్నారు. అగ్రిగోల్డ్ సంస్థ నందు 11 ఏళ్లుగా పనిచేసి దాదాపు రూ.50 లక్షల వరకు కంపెనీకి డిపాజిట్ల సేకరణ చేసి కంపెనీ మోసానికి బాలి అయ్యాడని అగ్రిగోల్డ్ కస్టమర్ అండ్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు మల్లికార్జున, నాయకులు రమేష్ ఓ ప్రకటనలో తెలిపారు. గురువారం ఉదయం నన్నూరు టోల్ ప్లాజా దగ్గరున్న కేసీ కెనాల్ నందు దూకి ఆత్మహత్య చేసుకున్నారని తెలిపారు. ప్రభుత్వం స్పందించి తక్షణమే ఆ కుటుంబానికి రూ.10 లక్షల ఎక్స్గ్రేషియా ఇచ్చి ఆ కుటుంబాన్ని ఆదుకోవాలన్నారు. మృతుని కుటుంబానికి అగ్రిగోల్డ్ కస్టమర్స్ అండ్ వెల్ఫేర్ అసోసియేషన్ కర్నూలు జిల్లా సమితి సంతాపం తెలిపింది.

షార్ట్ సర్క్యూట్‌తో ఫోటో స్టూడియో దగ్ధం

విశాలాంధ్ర - మంత్రాలయం: మండలంలోని కచ్చాపురం గ్రామంలో ఆంధ్ర ప్రగతి రాయలసీమ గ్రామీణ బ్యాంక్ ఎదురుగా డిజిటల్ ఫోటో స్టూడియోలో షార్ట్ సర్క్యూట్ వల్ల దగ్ధమైంది. వివరాల్లోకి వెళితే ఫోటో స్టూడియోలో కంప్యూటర్ సిస్టంతో పాటు ల్యాప్టాప్‌లు, నాలుగు డిజిటల్ కెమెరాలు, రెండు జిరాక్స్ మిషన్లు, పది ఆల్బమ్‌లు కాలి బూడిదయ్యాయి. మొత్తం విలువ రూ.10 లక్షలు ఉంటుందని బాధితులు తెలిపారు. ప్రభుత్వం ఆర్థిక సాయం చేయాలని కోరుచున్నారు.

ఆటో ఢీకొని యువకుడు మృతి

విశాలాంధ్ర - క్రిష్ణగిరి: ప్రమాదవశాత్తు ఆటో బైక్ ఢీకొని యువకుడు మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని ఆలంకొండ గ్రామ సమీపంలో గురువారం చోటుచేసుకుంది. బుధవారం ఉదయం ఆలంకొండ గ్రామానికి చెందిన యువకుడు చాకలి చిరంజీవి (15)తన బైక్‌పై వెళుతుండగా మద్దికేర మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన ఖలీల్ బాషా అనే డ్రైవర్ కూలి వాళ్ళని ఎక్కించుకొని అతివేగంగా లక్కసారం వైపు నుండి వస్తూ బైకును ఢీకొట్టాడన్నారు. బైక్ పై వెళ్తున్న చాకలి చిరంజీవి కింద పడగ తలకు, కుడి భుజానికి, దవడకు రక్త గాయాలు అయ్యాయని తెలిపారు. హుటాహుటిన డోన్ ప్రవేట్ వైద్యశాలకు తరలించారు. మెరుగైన చికిత్స నిమిత్తం హైదరాబాద్ ఉస్మానియా హాస్పిటల్‌కు వైద్యులు రిఫర్ చేశారన్నారు. చికిత్స పొందుతూ కోల్పోలేక గురువారం మృతి చెందినట్లు తెలిపారు. తల్లి ఫిర్యాదు మేరకు కృష్ణగిరి ఎస్సై మల్లికార్జున కేసు నమోదు చేశారు.

ఘనంగా సీవీ రామన్ జయంతి వేడుకలు

విశాలాంధ్ర - ఆస్పరి: మండల కేంద్రంలోని స్థానిక నారాయణ ప్రైమ్ స్కూల్ లో సర్ సి.వి రామన్ జయంతి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూల మాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు నరేష్ చారి మాట్లాడుతూ వైజ్ఞానిక శాస్త్రానికే వైద్యుడిలా మారి ప్రపంచానికి కాంతి పుంజమై నిలిచిన వ్యక్తి సీవీ రామన్ అన్నారు. వైజ్ఞానిక రంగంలో ప్రపంచ దేశాలను తలదన్నేలా భారత్‌ను శక్తివంతంగా చూపి, అబ్బురపరిచే ప్రయోగాలకు నిలువెత్తు వేదికలా నిలిచారని తెలిపారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నియోజకవర్గ అభివృద్ధికి నిధులు తీసుకురావాలి

విశాలాంధ్ర-పత్తికొండ: నియోజకవర్గ అభివృద్ధికి తగిన నిధులు తీసుకురావాలని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి క్రాంతి నాయుడు డిమాండ్ చేశారు. గురువారం ఎమ్మెల్యే కేఈ శ్యాం బాబుకు లేఖ రాసి విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో అత్యంత వెనుకబడిన నియోజకవర్గం పత్తికొండ అని, ఈనెల 11న జరగనున్న అసెంబ్లీ సమావేశాలలో నియోజకవర్గ అభివృద్ధికి అవసరమైన నిధులు తీసుకువచ్చేందుకు అసెంబ్లీలో ఎమ్మెల్యే తన వానిని వినిపించాలన్నారు. పత్తికొండలో టమోటా ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటు, నిరుద్యోగ యువతకు ఉచిత డీఎస్సీ కోచింగ్ సెంటర్, ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల, బాలికల వసతి గృహం, ప్రతి గ్రామానికి డిజిటల్ గ్రంథాలయాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. రైతులు పండించిన పంటలకు మద్దతు ధర, వలసల నివారణకు శాశ్వత పరిష్కారం చూపాలన్నారు.

కేసులు పరిష్కరించడం కోసం సమావేశం

విశాలాంధ్ర - కర్నూలు ఎడ్యుకేషన్ : డిసెంబర్ 14న ఆయా కోర్టు ప్రాంగణంలలో జాతీయ లోక్ అదాలత్ నిర్వహించడం జరుగుతుందని జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఛైర్మన్ జి.కబర్ధి తెలిపారు. గురువారం జిల్లా స్థాయిలో స్థానిక జిల్లా కోర్టు లోని న్యాయ సేవ సదన్‌లో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి.లీలా వెంకట శేషాద్రి, పోలీసు అధికారులు, ఇన్సూరెన్స్, బ్యాంక్, మున్సిపల్, భూసేకరణ ఇతర సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశములో కోర్టులలో పెండింగ్ ఉన్న రాజీ కాదగిన కాంపౌండబుల్ క్రిమినల్ కేసులు, మోటార్ ఆక్సిడెంట్, సివిల్ కేసులను త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ప్రజా వినియోగ సేవల కోసం శాశ్వత లోక్ అదాలత్ అధ్యక్షులు వెంకట హరినాథ్, కర్నూలు, నంద్యాల జిల్లా పోలీసు అధికారులు, న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

మండలంలో క్యాన్సర్ వ్యాధిపై ర్యాలీ

విశాలాంధ్ర - సి.బెళగల్: మండల కేంద్రమైన సి.బెళగల్ లోని డాక్టర్ మిథున్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వ వైద్యశాల నుండి సి.బెళగల్ గ్రామంలోని వీధుల గుండా హాస్పిటల్ సిబ్బంది విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. అనంతరం డాక్టర్ మిథున్ రెడ్డి మాట్లాడుతూ మానసికంగా మరియు శారీరకంగా ఆరోగ్యంగా ఉండాలని మరియు క్రమం తప్పని వైద్య పరీక్షలతో క్యాన్సర్ వ్యాధిని దూరం చేయవచ్చని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సిహెచ్‌ఓ ఉమామహేశ్వరి, హెచ్ ఇ పుష్పమ్మ, హెల్త్ సూపర్వైజర్లు మంగమ్మ, మద్దిలేటి, ఆశా కార్యకర్తలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

విశాలాంధ్ర - ఆదోని: ఏఐఎస్ఎఫ్ 30 వ జిల్లా మహాసభలు ఆదోనిలో నవంబర్ 12,13 వ తేదీలో జరుగుతున్న సందర్భంగా విద్యార్థులు పెద్ద ఎత్తున తరలి రావాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.షాబీర్ బాష పిలుపునిచ్చారు. గురువారం పట్టణంలోని స్థానిక విశాలాంధ్ర కార్యాలయంలో జిల్లా ఆఫీస్ బేరర్ల సమావేశం జిల్లా అధ్యక్షులు డి.సోమన్న అధ్యక్షతన ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశానికి సంపూర్ణ స్వాతంత్రం కావాలని, బ్రిటిష్ పాలకులను ఈ దేశం నుంచి తరిమి కొట్టాలని లక్ష్యంతో, స్వాతంత్ర సంగ్రామంలో పాల్గొన్న ఏకైక విద్యార్థి సంఘం అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ 30వ జిల్లా మహాసభలకు ఆదోని పట్టణం వేదిక కానుందని తెలిపారు. ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఎస్.శరత్ కుమార్, దస్తగిరి, శ్రీకాంత్, సహాయ కార్యదర్శులు రంగస్వామి, థామస్ పాల్గొన్నారు.

బీమా పథకాన్ని సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర -వెల్దుర్తి: రబీలో సాగు చేసిన పంటలకు రైతులు భీమా పథకానీ నమోదు చేసుకొనే రైతులకు అవగాహన కల్పించాలని మండలం లోని రైతు సేవా కేంద్రాల ద్వారా సిబ్బందికి ఏడిఏ విజయ మోహన్ ఆదేశించారు. మండల కేంద్రంలో వ్యవసాయ కార్యాలయంలో సిబ్బందితో మాట్లాడుతూ వరి పంటకు నమోదు చేసుకొనుటకు డిసెంబర్ 31 అని, మిగిలిన పంటలకు డిసెంబర్ 15 అని తెలిపారు. పంటల భీమా పథకాన్ని సద్వినియోగం చేసుకొనే రైతులు గ్రామాల్లోని రైతు సేవా కేంద్రాన్ని సంప్రదించాలని తెలిపారు.

అపోహలు నమ్మవద్దు : జేసీ

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : అపోహలు నమ్మవద్దని అర్హులందరికి దీపం -2 పథకం వర్తిస్తుందని జాయింట్ కలెక్టర్ డాక్టర్ నవ్య తెలిపారు. గురువారం కలెక్టరేట్‌లోని జాయింట్ కలెక్టర్ కాన్ఫరెన్స్ హాలులో జేసీ పాత్రికేయుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ దీపం -1 పథకంలో వచ్చిన వారికే దీపం-2 వర్తిస్తుందని వస్తున్న పుకార్లను ఆమె కొట్టి వేశారు. తెల్లరేషన్ కార్డు, ఆదార్‌కార్డును ,గ్యాస్ ఏజన్సీ వద్ద ఈకేవైసీ చేసుకున్న వారి తప్పక దీపం -2 వస్తుందన్నారు. 10 ఎకాల భూమి, పోర్ విల్లర్, 300 యూని ట్లు కరెంటు వాడే వారు, ఇన్‌కంట్యాక్స్ కట్టెవారు , ప్రభుత్వ ఉద్యోగులు అనర్హులౌవుతారన్నారు. ఇప్పటికి జిల్లాలో 4,72,85 మంది అర్హత సాధించారని సుమారు 80వేల మంది ఈకేవైసీ చేసుకోలేదన్నారు. ప్రజలు ఎటువంటి సందేహాలు అవసరం లేదని ఎటువంటి అనుమానాలు ఉన్నా 1967 కాల్ సెంటర్‌కు ఫోన్ చేసి అర్హుల జాబితాలో తమ పేరు ఉందా లేదా అన్న విషయం తెలుసుకోవచ్చున్నారు. చాలా మంది ఖాళీ సిలెండర్ లేకున్నా బుక్ చేసుకుంటున్నారని సిలిండర్ డెలివరి బాయి వస్తే తీసుకోలేక పోతున్నారన్నారు. మార్చి -31 వరకు మొదటి విడత సిలెండర్ తీసుకోవచ్చున్నారు. ప్రతి నాలుగు నెలలకు ఒక సిలెండర్ చొప్పున, సంవత్సరానికి నాలుగు సిలిండర్‌లు ప్రభుత్వం ఇస్తుందన్నారు. ప్రతి ఒక్కరు ఈ అవకాశంను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రజల అపోహలను తొలగించడం కోసం ప్రత్యేక చర్యలు తీసుకుని ప్రచారం చేస్తామని తెలిపారు. ఈకేవైసీ చేయించుకోని వారు వెంటనే ఈకేవైసీ చేసుకోవాలని కోరారు. బయట జరుగుతున్న పుకార్లను నమ్మవద్దన్నారు.

రాష్ట్రస్థాయి క్రీడలకు ఎంపికైన రోళ్లపాడు విద్యార్థి

విశాలాంధ్ర - తుగ్గలి: మండల పరిధిలోని మారుమూల గ్రామమైన రోళ్లపాడు గ్రామానికి చెందిన చరణ్ తేజ చిన్నప్పటి నుంచి పాఠశాలలో చదువుతూనే వివిధ క్రీడల్లో రానిస్తూ తన ప్రతిభను చాటుకుంటున్నాడు. క్రీడల్లో రాణిస్తున్న చరణ్ తేజ ప్రతిభను గుర్తించిన ఉపాధ్యాయులు స్కూల్ గేమ్స్ క్రీడల్లో అవకాశాలు ఇస్తూ తన ప్రతిభను మరింత జటిలం చేస్తూ విద్యార్థి చరణ్ తేజ్‌ను ప్రోత్సాహస్తూ క్రీడా రంగంలో మెరుగులు రుద్దుతూన్న తరుణంలో స్కూల్ స్థాయి క్రీడల నుంచి జిల్లా స్థాయి క్రీడల్లో రాణించడం తో తాను చదువుతున్న అంబేద్కర్ జూనియర్ ఇంటర్మీడియట్ కళాశాల అరికేరలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం చదువుతున్నాడు. రాష్ట్ర స్థాయి క్రీడలలో భాగంగా జూనియర్ కళాశాల నుంచి పసేద్దుల చరణ్ తేజ్ ఈ నెల 8 నుంచి 10వ తేదీ వరకు జరగబోయే రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలలో అండర్ 19 ఫుట్ బాల్ క్రీడలు ఆడేందుకు రాష్ట్ర స్థాయి క్రీడలకు ఎంపికయ్యాడు. ఈ రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలకు చరణ్ తేజ ఎంపికవ్వడంతో చరణ్ తల్లీ తండ్రులు, గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. విద్యార్థి పసేద్దుల చరణ్ తేజ్ క్రీడలలో ఇంకా అభివృద్ధిలోకి రావాలని కోరుకుంటున్నారు.

క్యాన్సర్‌పై విజయం - స్క్రీనింగ్‌తో సాధ్యం

విశాలాంధ్ర - మద్దికెర : జాతీయ అసంక్రమిత వ్యాధుల నియంత్రణ కార్యక్రమంలో భాగంగా గురువారం జాతీయ క్యాన్సర్ అవగాహన దినోత్సవం సందర్భంగా స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు శ్రీలక్ష్మి, రాగిణిల ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ సందర్భంగా వైద్యాధికారులు మాట్లాడుతూ క్యాన్సర్ పై విజయం స్క్రీనింగ్ తో సాధ్యమని ముందస్తు పరీక్ష ద్వారా క్యాన్సర్ నుండి కాపాడుకోవచ్చని తెలిపారు. క్షేత్ర స్థాయిలో ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ హెల్త్ ప్రొవైడర్లు, హెల్త్ సెక్రటరీలు, ఆశా కార్యకర్తలు ఆరోగ్య బృందాలుగా ఏర్పడి 18 ఏళ్ల నిండిన ప్రతి ఒక్కరికి ఉచితంగా క్యాన్సర్ పరీక్షలు నిర్వహించి, బ్రెస్ట్ క్యాన్సర్, సర్వైకల్ క్యాన్సర్, ఓరల్ క్యాన్సర్ పై అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. అనంతరం వైద్య ఆరోగ్య సిబ్బంది స్థానిక కె.వి.ఆర్ గర్ల్స్ హై స్కూల్‌ను సందర్శించి ఈ మూడు రకాల క్యాన్సర్‌పై అవగాహన కల్పించారు. కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ నిరంజన్ బాబు, హెల్త్ ఎడ్యుకేటర్ అక్బర్ బాష, ఆరోగ్య పర్యవేక్షకులు కృష్ణమ్మ, సూర్యనారాయణ, హెల్త్ ప్రొవైడర్లు మంజుల, అంజలి పాల్గొన్నారు.

ఇంటి నిర్మాణం కోసం రూ.5 లక్షలు మంజూరు చేయాలి

విశాలాంధ్ర - పెద్దకడబూరు: ఇంటి నిర్మాణం కోసం 5 లక్షల రూపాయలు మంజూరు చేయాలని సిపిఐ జిల్లా కార్య వర్గ సభ్యులు భాస్కర్ యాదవ్, మండల కార్యదర్శి వీరేష్, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఆంజనేయ, బిఎంకేయు మండల కార్యదర్శి కుమ్మరి చంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రమ్మైన పెద్దకడబూరులోని స్థానిక సిపిఐ కార్యాలయం నందు కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వం హయాంలో పేదలకు గ్రామాల్లో 1.5 సెంటు, పట్టణాల్లో 1 సెంటు చొప్పున ఇళ్ల స్థలాల పట్టాలు ఇవ్వడం జరిగిందన్నారు. ప్రభుత్వం ఇచ్చే ఇళ్ల స్థలాలు పేదల నివాసానికి ఏమాత్రం సరిపోదని సిపిఐ ఆనాడే వైసీపీ ప్రభుత్వానికి చెప్పినప్పటికీ ఖాతరు చేయకుండా నాటి ప్రభుత్వం మొండిగా ముందుకు వెళ్లిందని విమర్శించారు.ఇళ్ల పట్టాలు ఇచ్చినప్పటికీ ఇళ్ల స్థలాల పట్ల పేదలు సుముఖత చూపడం లేదని, పైగా ఇంటి నిర్మాణానికి ఇచ్చే ఆర్థిక సహాయం కూడా కేవలం 1.80 లక్షలు మాత్రమే ప్రకటించారని తెలిపారు. ఈ సొమ్ముతో పునాదులు కూడా పూర్తి కావన్నారు. ఈ సమస్యలన్నిటిపై కార్మిక సంఘం ఆధ్వర్యంలో నవంబరు 18న రాష్ట్ర వ్యాప్తంగా అన్ని గ్రామాల వార్డు సచివాలయాల వద్ద పేదలతో వ్యక్తిగత అర్జీలు అందించే ఆందోళన కార్యక్రమం చేపట్టడం జరుగుతుందన్నారు. నాయకులు లక్ష్మన్న, ఆంజనేయ, సుభాన్, నాగరాజు, మునిస్వామి, రాముడు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తా : ఎమ్మెల్యే

విశాలాంధ్ర - నందవరం: తన గెలుపులో భాగమైన నాగలదిన్నె గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని ఎమ్మెల్యే డాక్టర్ బివి జయ నాగేశ్వర రెడ్డి అన్నారు. గురువారం నాగలదిన్నెలో వీధి వీధి తిరుగుతూ గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గడిచిన 5ఏళ్ల వైకాపా పాలనలో గ్రామంలో చిటికెడు మట్టి కూడా వేయలేదని, మేము అధికారంలోకి వచ్చిన 5నెలల లోపు కొత్త కాలనిలో రూ.9 లక్షలు, పాత కాలనిలో రూ. 10లక్షలతో సిసి రోడ్లు, డ్రైనేజీలకు భూమి పూజ చేశామన్నారు. గ్రామంలో ఇల్లు, ఇంటి స్థలాలు అందిస్తామని, వరద కాలనిలో హౌసింగ్ దాదాపు 2 వేల పట్టాలు ఇస్తే, 594ఇల్లు మాత్రమే ఇల్లు కట్టుకున్నారని, కొన్ని పట్టాలు కబ్జాకు గురైయయని, ఆ స్థలాలను గుర్తించాలన్నారు. ఈ కార్యక్రమం టిడిపి సీనియర్ నాయకులు ఈరన్న గౌడ్, వెంకటరామిరెడ్డి, బండే గురుస్వామి, ఖాసిం వలి, ధర్మ పురం గోపాల్, నాగలదిన్నె టిడిపి నాయకులు, తహశీల్దార్ శ్రీనివాసులు, ఎంపిడిఓ పుల్లయ్య, యంఇఓ సుదర్శన్ రెడ్డి, ఏపియం రాఘవేంద్ర, ఏపీఓ శ్రీనివాసులు పాల్గొన్నారు.

బంగారు భవిష్యత్తు నాశనం చేసుకోవద్దు

విశాలాంధ్ర-ఆలూరు: మత్తు పదార్థాలతో తమ జీవితాలు నాశనం చేసుకోవద్దని ఎస్ఐ వెంటి నరసింహులు, డిఎల్ఎస్ఎ సిబ్బంది మాట్లాడుతూ మత్తు పదార్థాల వల్ల కలిగే దుష్పరిమాణాలపై అవగాహన కల్పించారు. రాఘవేంద్ర డిగ్రీ కళాశాల విద్యార్థులతో సమావేశమై ప్రధానంగా విద్యార్థులు యువత మేలుకొని మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని చెప్పారు. మత్తు పదార్థాలతో జీవితాలు బుగ్గిపాలు చేసుకోకుండా. చైతన్యంగా ఉండాలని, డ్రగ్స్, ర్యాగింగ్, గంజాయి, సైబర్ నేరాలు, మహిళలపై నేరాలు, ఫోక్స్ కేసులు, రోడ్డు భద్రత, కొత్త చట్టాలు, మత్తు పదార్థాలకు మీరు దూరంగా ఉండాలని చెప్పారు. ప్రిన్సిపల్, డిఎల్ఎస్ఎ సిబ్బంది, పోలీస్ సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు అవసరం

విశాలాంధ్ర - కర్నూలు సిటీ: ప్రజలు తమ ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని కంటి వైద్య నిపుణులు లయన్ డాక్టర్ జయప్రకాష్ సూచించారు. లయన్స్ క్లబ్ ఆఫ్ కర్నూల్ మెల్విన్ జోన్స్, బాలసాయి కంటి ఆసుపత్రి, రంగనాయకులు క్లినిక్‌ల సంయుక్తంగా గురువారం సీతారాం నగర్ అక్షర స్కూల్ ఆవరణలో వయోవృద్ధులకు, చిన్నారులకు ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. లయన్ డాక్టర్ జయప్రకాష్ మాట్లాడుతూ కంటి సమస్యలను ప్రాథమిక దశలోనే గుర్తించి, అవసరమైన వైద్య పరీక్షలు చేయిం చుకోవాలన్నారు. లయన్స్ క్లబ్ ఆఫ్ కర్నూల్ మెల్విన్ జోన్స్ క్లబ్ ప్రతినిధి లయన్ డాక్టర్ రాయపాటి శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో స్లమ్ పరిసరాల్లో లయన్స్ క్లబ్ ఆఫ్ కర్నూలు మెల్విన్ జోన్స్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తు న్నామన్నారు. అక్షర స్కూల్ ప్రిన్సిపల్ విద్యా దేవి, నైస్ స్వచ్ఛంద సేవా సంస్థ కార్యవర్గ సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

పట్టణ సుందరీకరణే ప్రధాన లక్ష్యం

విశాలాంధ్ర - ఎమ్మిగనూరు టౌన్: పట్టణ అభివృద్ధి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా స్టేట్ బ్యాంక్ సర్కిల్, శ్రీనివాస సర్కిల్, సోమేశ్వర థియేటర్, బసవన్న గుడి, ఆర్‌సిఎం చర్చ్, గంజిల్లా రోడ్డు, మార్కెట్ యార్డు ప్రధాన రహదారులను ఎమ్మెల్యే బీవీ జయ నాగేశ్వర్ రెడ్డి సందర్శించారు. తేరు బజారులోని శ్రీ నీలకంఠేశ్వర స్వామి రథం ఇరు వైపులా రోడ్డు వేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం శ్రీ నీలకంఠేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణ అభివృద్దే నా ప్రధాన లక్ష్యమని, అన్ని వార్డుల్లో ప్రధాన రహదారుల్లో, రోడ్డు నిర్మాణ పనులు త్వరలోనే ప్రారంభమవుతాయని అన్నారు. పట్టణంలో ఎక్కడ కూడా ఒక గుంత కూడా కనిపించకుండా చేస్తామన్నారు. మున్సిపల్ కమిషనర్ పాల్గొన్నారు.

విశాలాంధ్ర కర్నూలు/నంద్యాల
www.visalaandra.com
కర్నూలు, శుక్రవారం 08, నవంబర్ 2024

ఐఎంఏ ఆధ్వర్యంలో జాతీయ క్యాన్సర్ అవగాహన

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : గురువారం జాతీయ క్యాన్సర్ అవగాహన దినోత్సవం పురస్కరించుకుని భారతీయ వైద్య సంఘం నంద్యాల శాఖ, ఉదయానంద కార్కినోస్ క్యాన్సర్ ఆసుపత్రి ఆధ్వర్యంలో స్థానిక పిఎస్సి, కెవిఎస్సి డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ శశికళ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు డాక్టర్ జి.రవికృష్ణ, నంద్యాల ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ మధు సూదన రావు, ఉదయానంద కార్కినోస్ క్యాన్సర్ వైద్య నిపుణులు డాక్టర్ ప్రణీత్ పాల్గొని ప్రసంగించారు. ఐఎంఏ నంద్యాల శాఖ, ఉదయానంద కార్కినోస్ క్యాన్సర్ ఆసుపత్రి సంయుక్తంగా రూపొందించిన క్యాన్సర్‌పై ప్రజా అవగాహన కరపత్రాలు ప్రిన్సిపల్ డాక్టర్ శశికళ విడుదల చేశారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ శశికళ మాట్లాడుతూ ఐఎంఏ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఆరోగ్య అవగాహన సదస్సులు నిర్వహించడం ప్రశంసనీయ మన్నారు. విద్యార్థులలో ఆరోగ్య అంశాలపై అవగాహన కల్పిస్తే వారు తమ ప్రాంతాలలో ప్రజలకు వివరించడానికి అవకాశం ఏర్పడుతుందన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ రవికృష్ణ మాట్లాడుతూ ఐఎంఏ ఆధ్వర్యంలో కళాశాలలు, వివిధ ప్రాంతాలలో ఆరోగ్య అంశాలపై ప్రజా అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం, గిరిజన, గ్రామీణ ప్రాంతాల్లోఉచిత వైద్య శిబిరాలు నిర్వహించడం సామాజిక బాధ్యతలో భాగంగా వైద్యులు నిర్వహిస్తున్నారని తెలిపారు. డాక్టర్ మధుసూదన రావు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా విద్యార్థులకు క్యాన్సర్ పై ప్రాథమిక అవగాహన కల్పించారు. సీనియర్ ఐఎంఏ వైద్యులు డాక్టర్ రాజశేఖర్, కళాశాల వైస్ ప్రిన్సిపల్ శైలజా రాణి, కళాశాల ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ రామ లింగారెడ్డి, తెలుగు అధ్యాపకురాలు వెంకట లక్ష్మమ్మ, ఫిజికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ శ్రీనివాసులు పాల్గొన్నారు.

ఇద్దరూ ఇద్దరే..!

కత్తి పోటీల్లో సత్తా చాటుతున్న అక్కా తమ్ముడు

విశాలాంధ్ర - చాగలమర్రి : తల్లిదండ్రులు ఇద్దరూ వ్యాయామ సంచాలకులు, వారిని ఆదర్శంగా తీసుకున్న పిల్లలు ఆటల్లో రాణిస్తూ పతకాల పంట పండిస్తున్నారు. పోటీలు ఎక్కడ జరిగినా సత్తా చాటుతున్నారు. నేటి తరానికి ఆదర్శంగా నిలుస్తున్నారు. చాగల మర్రి పట్టణంలోని చంద్ర ఓబుల్ రెడ్డి, ఆశాజ్యోతి రెడ్డి ఇద్దరూ ప్రభుత్వ పీడీలు చంద్ర ఓబుల్ రెడ్డి వైఎస్సార్ జిల్లా రాజుపాలెం మండలం టంగుటూరు జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో పీడీగా విధులు నిర్వహిస్తుండగా, ఆశాజ్యోతి రెడ్డి చాగల మర్రి మండలంలోని పెద్దబోధనం జడ్పీ ఉన్నత పాఠశాలలో పీడీగా విధులు నిర్వహిస్తున్నారు. తల్లిదండ్రులను ఆదర్శంగా తీసుకున్న కుమారుడు, కుమార్తె వారి సూచనలు, సలహాలతో రాష్ట్ర, జాతీయస్థాయిల్లో స్వర్ణ పతకాలు సాధించి దూసుకెళ్తున్నారు. కుమార్తె అశ్రిత రెడ్డి పట్టణంలోని సెయింట్ ఆన్స్ ఉన్నత పాఠ శాలలో ఎనిమిదో తరగతి చదువుతోంది. చదువుతో పాటు ఆటల్లోనూ రాణి స్తోంది. రాష్ట్ర, జాతీయస్థాయి ఫెన్సింగ్ పోటీల్లో పతకాలను సాదిస్తోంది.

సాధించిన పతకాలు ఇవే : 2022లో ఒంగోలులో జరిగిన రాష్ట్రస్థాయి పెన్సింగ్ పోటీల్లో స్వర్ణం సాధించి జాతీయస్థాయికి ఎంపికయ్యారు. 2022 ఆగస్టులో మహా రాష్ట్రంలోని నాసిక్ పట్టణంలో మినీ నేషనల్ పోటీల్లో ప్రశంసా పత్రాన్ని దక్కించుకున్నారు. 2022 ఏడాదిలో 66వ స్కూలే మ్స్ లో పాల్గొని రాష్ట్రస్థాయిలో స్వర్ణ పతకం సాధించారు. 2023లో 67వ స్కూలేమ్స్ రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొని స్వర్ణ పతకం సాధించి, జాతీ యస్థాయికి ఎంపికయ్యారు. 2023లో చత్తీస్గఢ్లోని జగదల్పూర్లో జరిగిన జాతీయస్థాయి పెన్సింగ్ పోటీల్లో పాల్గొని ప్రశంసా పత్రం దక్కించుకున్నారు. ఒలింపిక్స్ లో దేశం తరపున పాల్గొనాలనే లక్ష్యంతో ప్రస్తుతం చెన్నైలో ప్రత్యేక తర్ఫీదు పొందుతున్నారు.

జాతీయస్థాయికి సిద్ధం : కుమారుడు అజిత్ రెడ్డి చాగల మర్రి పట్టణంలో ఆరో తరగతి చదువుతున్నాడు. ఆటలపై ఆసక్తితో కత్తి పోటీల్లో స్వర్ణపతకాలతో దూసుకెళ్తున్నాడు. జాతీయ స్థాయిలో గుర్తింపు పొందేందుకు దూసుకెళ్తున్నాడు.

ఏయే పోటీల్లో : 2022లో ఒంగోలులో నిర్వహించిన రాష్ట్రస్థాయి ఫెన్సింగ్ పోటీల్లో స్వర్ణ పతకాన్ని సాధించి జాతీయస్థాయికి ఎంపికయ్యారు. ఇదే ఏడాది మహారాష్ట్రలోని నాసిక్లో నిర్వహించిన జాతీయస్థాయి పోటీల్లో ప్రతిభ చూపి ప్రశంసాపత్రాన్ని పొందారు. 2023లో కాకినాడలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి ఫెన్సింగ్ పోటీల్లో స్వర్ణ పతకం సాధించారు. 2024 జూన్లో ఒడిశా లోని కటక్లో నిర్వహించిన జాతీయస్థాయి ఫెన్సింగ్ పోటీల్లో ప్రతిభ చూపారు. 2024లో నంద్యాలలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో స్వర్ణపతకం సాదించారు. చక్కటి ప్రతిభ చూపి జాతీయస్థాయి పోటీ లకు ఎంపికయ్యారు. 2024 నవంబరులో జమ్మూ-కశ్మీర్ లో జరిగే జాతీయస్థాయి పోటీ లకు సిద్ధమవుతున్నట్లు అజిత్ చెబుతున్నారు.

ఐదు గోల్డ్ మెడల్స్ సాధించిన ఆణిముత్యం

విశాలాంధ్ర బ్యూరో-నంద్యాల : నంద్యాలకు చెందిన సింధుజకు ఎంఏ విభాగంలో కర్ణాటక యూనివర్సిటీలో ఫస్ట్ ర్యాంక్ సాధించి ఒకేసారి 5 గోల్డ్ మెడల్స్ సాధించింది. ఈ సంద ర్భంగా గోల్డ్ మెడల్స్ సాధించిన సింధుజకు నంద్యాల ఎంపీ, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎంపీ శబరి మాట్లాడుతూ సివిల్స్ చదివి మన రాష్టానికి, దేశానికీ పేరు ప్రఖ్యాతలు తీసుకు రావాలని, నీకు అన్ని రకాల సహాయ సహకారాలు తాను అందిస్తానని ఆమె హామీ ఇచ్చారు. నంద్యాల పట్టణానికి చెందిన పసేద్దుల సింధుజ ఎంఏ చరిత్ర విభాగంలో కర్ణాటక యూనివర్సిటీ ఫస్ట్ ర్యాంక్ రావడం ఐదు గోల్డ్ మెడల్స్ రావడం నంద్యాల జిల్లాకే గర్వకారణమన్నారు. ఒక మధ్య తరగతి కుటుంబంలో జన్మించిన సింధుజ చదువుల తల్లిగా నిలిచారని కొనియాడారు. ఇంతకన్నా ఉన్నత చదువులు చదుకునేం దుకు తాను అండగా ఉంటానని ఎంపీ బైరెడ్డి శబరి భరోసా ఇస్తారు.

ఇంజినీరింగ్ అసిస్టెంట్లకు అవగాహన సదస్సు

విశాలాంధ్ర - జిల్లా పరిషత్ కర్నూల్: పంచాయితీ రాజ్ శాఖ నంద్యాల జిల్లా పిఐయు ఇంజినీరింగ్ అసిస్టెంట్లకు జిల్లా పరిషత్ సమావేశ భవనంలో గురువారం ఒకరోజు అవగాహన సదస్సును నిర్వహించారు. సదస్సుకు ముఖ్య అతిధులుగా పంచాయితి రాజ్ ఎస్.ఈ రామచంద్ర రెడ్డి, ఈఈలు రఘురామి రెడ్డి, నాగరాజులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇంజినీరింగ్ అసిస్టెంట్లకు సిమెంట్ రోడ్ల నిర్మాణం మరియు నాణ్యతపై అవగాహన సదస్సు నిర్వహించడం చాలా ఉపయోగమని ఇలాంటి శిక్షణ ద్వారా ఎలాంటి నాణ్యత ప్రమాణాలు పాటించాలి ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలనే విషయాలు తెలుస్తాయన్నారు. క్షేత్ర స్థాయిలో పని చేస్తున్న ఇంజినీర్లకు ఈ సదస్సు చాలా ఉపయోగమని కచ్చితంగా ప్రతి ఒక్కరు నాణ్యత ప్రమాణాలు పాటించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అవగాహన సదస్సుకు హజరయిన ఇంజినీర్ల కు క్వాలిటీ కంట్రోల్ డిఈఈ రవీంద్ర రెడ్డి, డోన్ డిఈఈ గంగాధర్, నందికొట్కూరు డిఈఈ దనిబాబు, కర్నూలు క్వాలిటీ కంట్రోల్ ఏఈ కె.విజయ భాస్కర్ లు శిక్షణ ను అందించారు. ఈ కార్యక్రమంలో ఇంజినీరింగ్ అసిస్టెంట్‌లు పాల్గొన్నారు.

సుబ్రహ్మణ్యేశ్వరునికి షష్టి పూజలు

విశాలాంధ్ర - మద్దికెర: మండల కేంద్రమైన మద్దికెర గ్రామంలో వెలిసిన కోరిన కోరికలు తీర్చే ఆరోగ్య ప్రదాత కొలిచిన వారికి కొంగు బంగారం సంతాన వరుదుడైన శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవాలయం నందు గురువారం షష్టి సందర్భముగా స్వామివారికి సామూహిక అభిషేకాలు, జాతకంలో ఆశ్లేష నక్షత్ర దోషము, కుజదోషం, రాహుకేతు నివారణ, ఉద్యోగ విద్య వ్యాపార అభివృద్ధి కొరకు వివాహ సంతాన ఆరోగ్య సమస్యల కొరకు సామూహిక హోమాలతో పాటు వేద పండితులు విశేష పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించినట్లు ఆలయ కార్య నిర్వాహకులు ఎస్ విజయ్ ప్రసాద్ యాదవ్, దేవాలయ కమిటీ సభ్యులు తెలిపారు.

రాష్ట్రస్థాయి పోటీలకు విద్యార్థులు ఎంపిక

విశాలాంధ్ర - ఆత్మకూరు టౌన్ : స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అండర్-14 విభాగంలో బాక్సింగ్ పోటీలకు డిపాల్ పాఠశాల విద్యార్థులు యుగం ధర్, మోహన్ కృష్ణ సాయి ఎంపికైనట్లు డిపాల్ ప్రిన్సిపాల్ ఫాదర్ షిన్స్, వైస్ ప్రిన్సిపాల్ ఫాదర్ వినీత్ తెలిపారు. ఈ సందర్భంగా ఫాదర్స్ మాట్లాడుతూ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అండర్ -14 విభాగంలో జరిగిన జిల్లాస్థాయి బాక్సింగ్ పోటీలో ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారు అని తెలిపారు. ఈ నెల 21 నుంచి 24వ తేదీ వరకు మచిలీపట్నంలో జరిగే రాష్ట్రస్థాయి బాక్సింగ్ ఛాంపియన్ షిప్‌లో పాల్గొంటారని తెలిపారు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన యుగం ధర్, మోహన్ కృష్ణ సాయి ఫాదర్స్‌తో పాటు పాఠశాల ఉపాధ్యాయులు, వ్యాయామ ఉపాధ్యాయులు అభినందించారు. రాష్ట్రస్థాయి నుంచి జాతీయ స్థాయికి ఎదగాలని ఆశ భవాన్ని వ్యక్తం చేశారు.

సబ్ కోర్ట్ ఏర్పాటు చేయాలి

విశాలాంధ్ర-పత్తికొండ: పత్తికొండ రెవెన్యూ డివిజన్ లో సబ్ కోర్ట్ ఏర్పాటు చేయాలని బార్ అసోసియేషన్ అధ్యక్షులు బి.రంగస్వామి, సీని యర్ న్యాయవాదులు సురేష్ కుమార్, మైరాముడులు విజ్ఞప్తి చేశారు. గురువారం ఎమ్మెల్యే కేఈ శ్యాంబాబు ఆధ్వర్యంలో పత్తికొండ న్యాయ వాదులు నంద్యాలలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో న్యాయశాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన న్యాయ సేవలు అందించేందుకు పత్తికొండ డివిజన్లో సబ్ కోర్ట్ ఏర్పాటు చేయాలని కోరగా న్యాయశాఖ మంత్రి సానుకూలంగా స్పందించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు సత్యనారాయణ, సురేంద్ర కుమార్, సోమప్ప, కృష్ణయ్య, నరసింహ ఆచారి, రాజశేఖర్ నాయుడు, రవికుమార్, వాసు, మునయ్య తదితరులు పాల్గొన్నారు.

ఇసుకను తరలిస్తే కఠిన చర్యలే : తహశీల్దార్

విశాలాంధ్ర - కోడుమూరు : పట్టణ శివారులోని హంద్రీ నది నుంచి, మండలంలోని గ్రామాలలో గ్రామ ప్రజలకు మంచినీటి సరఫరా కోసం హంద్రీనదీ పరివాహక ప్రాంతంలో వేసిన మంచినీటి పథకాల బోరుబావులు వద్ద నుంచి అక్రమంగా ఇసుకను తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని మండల తహశీల్దార్ డి వెంకటేష్ నాయక్ ఎద్దుల బండ్లు, ట్రాక్టర్ యజమానులను హెచ్చరించారు. ఈ మేరకు మండల తహశీల్దార్ గురువారం ఒక ప్రకటన విడుదల చేస్తూ హంద్రీ నది పరివాహక ప్రాంతాలలోని మంచినీటి పథకాల వద్ద 200 మీటర్ల వరకు వోల్టా చట్టం ప్రకారం ఇసుకను తరలించకూడదని నిబంధనలు ఉన్నాయని, ప్రజలు ఎవరు మంచినీటి పథకాల వద్ద ఇసుక తరలించకూడదని ఆదేశించారు. ఇసుకను తరలించే ట్రాక్టర్లను సీజ్ చేసి,ట్రాక్టర్ యజమానులపై చట్టపరమైన కఠినచర్యలు తీసుకోవడం జరుగుతుందని తహశీల్దార్ వెంకటేష్ నాయక్ హెచ్చరించారు.

రాష్ట్ర స్థాయి ఈత పోటీల్లో జిల్లా స్విమ్మర్ల ప్రతిభ

విశాలాంధ్ర - కర్నూలు ఎడ్యుకేషన్ : 68వ ఎస్‌జిఎఫ్ఐ ఇంటర్ డిస్ట్రిక్ట్ బాలురు, బాలికల స్విమ్మింగ్ కాంపిటీషన్స్ -2024- 25లో జిల్లా స్విమ్మర్లు ప్రతిభ కనబరిచారు. ఈనెల 5,6,7 తేదీల్లో పల్నాడు జిల్లా నరసరావుపేట ఎస్ ఎస్ ఎన్ కళాశాల స్విమ్మింగ్ పూల్‌లో నిర్వహించిన ఈత పోటీల్లో అండర్ 19 బాలుర విభాగంలో మనోజ్ 100 బ్రెస్ట్ స్ట్రోక్‌లో సిల్వర్, 50 బ్రెస్ట్ స్ట్రోక్ లో బ్రాన్జ్ మెడల్స్, మనీష్ 1500 మీటర్స్ ఫ్రీ స్టైల్ లో గోల్డ్, 200 మీటర్స్ బ్రెస్ట్ స్ట్రోక్ లో సిల్వర్, అండర్ 19 బాలికల విభాగంలో షేక్ సామియా తంజీమ్ 50, 100 బ్రెస్ట్ స్ట్రోక్,100 ఫ్రీ స్టైల్ లో మూడు గోల్డ్ మెడల్స్, అండర్ 17 బాలికల విభాగంలో పి.హేమలత 100 మీటర్స్ బ్యాక్ స్ట్రోక్‌లో గోల్డ్, 100 మీటర్స్ బటర్ ఫ్లై, 100 మీటర్స్ బ్రెస్ట్ స్ట్రోక్ లో బ్రాంజ్ మెడల్స్, అండర్ 17 బాలుర విభాగంలో షేక్ మొహమ్మద్ షాకిబ్ 100 మీటర్స్ ఫ్రీ స్టైల్‌లో బ్రాంజ్ మెడల్, కె. వైశాలి 100 ఫ్రీ స్టైల్, 50 బ్యాక్ స్ట్రోక్ లో రెండు గోల్డ్ మెడల్స్, ఎం.అర్చన 100 మీటర్స్ ఫ్రీ స్టైల్ లో బ్రాంజ్, బి.సురేఖ 50 మీటర్స్ బ్యాక్ స్ట్రోక్ లో సిల్వర్, 50 మీటర్స్ ఫ్రీ స్టైల్ లో బ్రాంజ్ మెడల్స్, అండర్ 14 గర్ల్స్ విభాగంలో 200 మీటర్స్ బటర్ ఫ్లైలో బి.సిరి చేతన రాజ్ సిల్వర్, కె.శృతి 200 మీటర్స్ బటర్ ఫ్లైలో సిల్వర్ మెడల్స్ సాధించారు. పథకాలు సాధించిన విజేతలకు పల్నాడు జిల్లా ఈత శిక్షకులు కే.సురేష్ కుమార్, కర్నూలు ఈతకొలను శిక్షకులు ఎ.నట రాజరావు, తిరుపతి జిల్లా ఈత శిక్షకులు చక్రవర్తి మెడల్స్, సర్టిఫికెట్స్ ప్రదానం చేసి అభినందించారు, కర్నూలు డీఎస్‌డీఓ భూపతిరావు, కర్నూలు జిల్లా స్కూల్ గేమ్స్ సెక్రటరీ గిడ్డయ్య, టీ మేనేజర్ విజయలక్ష్మి, కర్నూలు డిస్ట్రిక్ట్ అక్వాటిక్ అసోసియేషన్ అధ్యక్షులు నర్సిమాచార్య, సెక్రటరీ రామకృష్ణ యాదవ్, ఉపాధ్యక్షులు రమేష్, ట్రెజరర్ దస్తగిరి అభినందనలు తెలిపారు.

క్యాన్సపైపై విజయం-స్క్రీనింగ్‌తో సాధ్యం

విశాలాంధ్ర-కోడుమూరు : నియోజకవర్గ కేంద్రమైన కోడుమూరు పట్టణంలో గురువారం కో-లోకేటెడ్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యా ధికారి డాక్టర్ శ్రీమంత్ మాదన్న ఆధ్వర్యంలో నవంబర్ 7న జాతీయ క్యాన్సర్ అవగాహన దినోత్సవం పురస్కరించుకొని క్యాన్సర్‌పై ప్రజలకు అవగాహన ర్యాలీ నిర్వ హించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ ఈనెల 14వ తేదీ నుంచి ఎన్‌సిడి-సిడి 3.0 సర్వేలో భాగంగా ప్రతిఇంటిలో 18 ఏళ్ల పైబడ్డ వారందరికీ బిపి, షుగర్, హిమోగ్లోబిన్ పరీక్షలు, నోటి, బ్రెస్ట్, సర్వేకల్ క్యాన్సర్‌లపై స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహిస్తున్నామని తెలిపారు. అనంతరం క్యాన్సర్‌పై అవగాహన కార్యక్రమంలో భాగంగా గ్రామపంచాయతీ కార్యాలయం వద్దనుండి ర్యాలీ ప్రారంభమై కోట్ల సర్కిల్, పాత బస్టాండ్, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సర్కిల్,కొత్త బస్టాండ్, చిన్న బోయవీధి, పెద్ద బోయ గేరి, తేరు బజార్, సంత మార్కెట్ తదితర పురవీధుల గుండా కలియ తిరుగుతూ క్యాన్సర్ పై ప్రజలకు అవగాహన కార్యక్రమం చేపట్టారు. వారు క్యాన్సర్‌పై విజయం-స్క్రీనింగ్ తోనే సాధ్యం, ముందస్తు పరీక్ష-క్యాన్సర్ నుండి రక్ష,18 సంవత్సరాలు దాటిన ప్రతి ఒక్కరికి ఇంటి వద్దనే-ఉచితంగా క్యాన్సర్ పరీక్షలు,వైద్య పరీక్షలకు దగ్గర కండి-క్యాన్సర్‌ను దూరం చేయండి, పొగాకు ఉత్పత్తుల వాడకం మానండి - క్యాన్సర్ నుండి దూరంగా ఉండండి అంటూ పెద్దఎత్తున నినాదాలు చేస్తూ ఊరేగింపు నిర్వహించారు.ఆరోగ్య విస్తరణ అధి కారి నరసప్ప, హెల్త్‌సూపర్వైజర్ కే.కమాల్ సాహెబ్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు పాల్గొన్నారు.

పాములపాడు వరకు బీటీ రోడ్డు వేయాలి

విశాలాంధ్ర - జూపాడుబంగ్లా : మండలంలోని తరిగోపుల మజార గ్రామమైన రామసముద్రం నుండి మండల కేంద్రానికి వెళ్లేందుకు రామ సముద్ర గ్రామ ప్రజలు అనేక ఇబ్బందులు గురవుతున్నారని, ప్రజల సౌకర్యాలు కోసంరోడ్డు వెడల్పు చేసి, బీటీ రోడ్డును నిర్మించాలని ఎమ్మార్పీఎస్ జిల్లా కో కన్వినర్ లింగాల స్వాములు మాదిగ ప్రభుత్వాన్ని, అధికారులను డిమాండ్ చేశారు. గురువారం రామ సముద్రం రోడ్డును ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ జిల్లా కోకన్వీనర్ లింగాల స్వాములు మాట్లాడుతూ రామ సముద్రం గ్రామానికి చెందిన ప్రజలు ఏదైనా అవసరాల కోసం కానీ వైద్యం కోసం ఇతరాత్ర పనుల నిమిత్తం వెళ్లాలంటే అనేక ఇబ్బందులకు గురవుతున్నారని ఆయన తెలిపారు. రామసముద్రం నుండి పాములపాడు ప్రజలు వెళ్లాలంటే రహ దారి పై గుంతల రోడ్డుకు ఇరువైపులా ముల్లకంపలతో నిండుక పోయిందని ఆయన తెలిపారు. ఇటు రామసముద్రం గ్రామ ప్రజల వైద్య అవసరాల కోసం అటు పాములపాడు రైతులను దృష్టిలో ఉంచుకొని వెంటనే రోడ్డు నిర్మించాలని ఆయన తెలిపారు. రహదారి నిర్మించలేని పక్షంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో రామసముద్రం గ్రామ ప్రజలను, పాములపాడు రైతులను ఏకం చేసి పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామని ఆయన హెచ్చరించారు. గ్రామ ప్రజలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

అర్జీల పరిష్కారంకు ప్రాదాన్యత ఇవ్వాలి

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు: ప్రజా పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చే అర్జీల పరిష్కారంకు ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా రెవెన్యూ అధికారి సి.వెంకట నారాయణమ్మ పేర్కొన్నారు. గురువారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్ - పిజిఆర్ఎస్‌కు వచ్చే అర్జీలకు సరైన ఎండార్స్మెంట్ ఇచ్చే విధంగా అధికారులు, కంప్యూటర్ ఆపరేటర్లకు జిల్లా రెవెన్యూ అధికారి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి మాట్లాడుతూ పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్ - పిజిఆర్ఎస్‌కు వచ్చిన దరఖాస్తులను పరిష్కారంలో అర్జీదారులకు ఇచ్చే ఎండార్స్మెంట్ లో నాణ్యతను పెంచడానికి జిల్లా కలెక్టర్ వారి ఆదేశాల మేరకు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల నుంచి వస్తున్న దరఖాస్తు పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందన్నారు. సమావేశంలో పిజిఆర్ఎస్ నోడల్ ఆఫీసర్లు జిల్లా ఉపాధి కల్పన అధికారి దీప్తి, కెఆర్సిసి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ నాగ ప్రసన్న లక్ష్మి, జిల్లా స్థాయి అధికారులు, కంప్యూటర్ ఆపరేటర్లు పాల్గొన్నారు.

భక్త కనకదాసు జయంతిని అధికారికంగా నిర్వహించాలి



విశాలాంధ్ర - హొళగుంద : మదాసి మదారి కురువ సంఘం కమిటీ సభ్యులు సమావేశం జరిగింది. మాదాసి కురువ సంఘం ఆలూరు తాలూకా ప్రధాన కార్యదర్శి పెద్ద హ్యాట మల్లయ్య,కనక శ్రీ యూత్ నాయకుడు, ఎస్కే గిరి, హొళగుందా మండల మాదాసి కురువ సంఘం అధ్యక్షులు పంపాపతి, మాట్లాడుతూ కురువల ఆరాధ దైవమైన భక్త కనకదాసు జయంతి మహోత్సవాన్ని 18న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అధికారికంగా నిర్వహించి భక్త కనకదాసు కార్యక్రమాన్ని స్టేట్ ప్రోగ్రాంగా జిల్లాలోని నిర్వహించాలని డిమాండ్ చేశారు. గౌరవ అధ్యక్షులు కొగిలాతోట శేషప్ప, బసవ, చిన్నహ్యాట మాజీ సర్పంచ్ విరబద్రప్ప, హొళగుందా మండలం మాదాసి కురువ సంగం సహాయ కార్యదర్శి గాది, సంఘం నాయకుడు గాదిలింగప్ప తదితరులు పాల్గొన్నారు.

టెక్నికల్ సర్టిఫికేట్ కోర్సు పరీక్షలకు నోటిఫికేషన్

విశాలాంధ్ర - కర్నూలు ఎడ్యుకేషన్: సంచాలకులు, ప్రభుత్వ పరీక్షల విభాగము వారి ఆదేశాల మేరకు టెక్నికల్ సర్టిఫికేట్ కోర్సు పరీక్షలకు నోటిఫికేషన్ జారీ చేయబడినది. ఇందులో డ్రాయింగ్, హ్యాండ్ లూమ్ వీవింగ్, టైలరింగ్, ఎంబ్రాయిడరీ విభాగాలలో లోయర్, హైయర్ గ్రేడ్‌లలో పరీక్షలు జనవరి 2025లో జిల్లాలో గుర్తింపు పొందిన పరీక్షా కేంద్రాలలో నిర్వహించబడును. ఇందుకు 7వ తరగతి, ఆపై తరగతులు పాసైన అభ్యర్థులు లోయర్ గ్రేడ్ పరీక్షలు, ఎవరైతే లోయర్ గ్రేడ్ లేదా తత్సమాన పరీక్షల యందు ఉత్తీర్ణత పొంది ఉన్నారో అట్టి వారు హయ్యర్ గ్రేడ్ నందు పరీక్షలు వ్రాయుటకు అర్హులు. ఇతర రాష్ట్రాల నుండి అర్హత కలిగి ఉండి ఈ పరీక్షలు వ్రాయుటకు ఆసక్తి కలిగి ఉన్నారో అట్టి వారు ముందుగానే సంచాలకులు, ప్రభుత్వ పరీక్షల విభాగము, అమరావతి వారిచే అనుమతి పొంది ఉండవలెను.

స్మారక ట్రస్ట్ సౌజన్యం వారిచే మెమొంటోలు బహుమతుల ప్రదానం

విశాలాంధ్ర - సి.బెళగల్: స్మారక ట్రస్ట్ సౌజన్యం వారిచే మెమొంటోలు, బహుమతుల ప్రధాన కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల పరిధిలోని బురాన్ దొడ్డి హైస్కూల్‌లో క్రీడల్లోమరియు విద్యలో ప్రతిభ చాటిన విద్యార్థులకు గొళ్ల బుడ్డన్న లక్ష్మమ్మ, ఉదయ్ కుమార్ స్మారక ట్రస్టు సౌజన్యం వారు గురువారం బహుమతులతో పాటు మెమొంటోలను ప్రదానం చేశారు. ముందుగా ట్రస్టును ప్రారంభించి ఈ ట్రస్టును బురాన్ దొడ్డికే పరిమితం కాకుండా మండలంలోని అన్నీ పాఠశాలలో ప్రతిభా వంతులకు, నిరుపేద విద్యార్థులకు అండగా ఉంటుందని ట్రస్టు డైరెక్టర్ జయరాముడు, ట్రస్టు అధ్యక్షులు డాక్టర్ శ్రీరాములు, ఉపాధ్యక్షులు తరుణ్ కుమార్, చంద్ర శేఖర్‌లు అన్నారు. మాబాల్య దశలో చదువు కోసం 5 కిలోమీటర్లు నడిచి బెళగల్‌లో అభ్యసించాల్సి ఉండేదన్నారు. తమ కుటుంబం దృష్టి కేంద్రికరించి 2001లో మూడేకరాలు ఇచ్చి హైస్కూల్ ఏర్పాటుకు శ్రీకారం చుట్టామని మా ఊరికి మేలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు కోశాధికారి వీర కుమార్, విద్యాధికారులు జ్యోతి, ఆదమ్ బాష, ఎస్సై తిమ్మారెడ్డి, గురుకుల మోడల్ ప్రిన్సిపాల్స్ బలరాం, వంశీమోహన్ రావు, వెల్దుర్తి ఎంఈఓ -2 రమేష్, సంఘాల మాజీ సర్పంచ్ హనుమంతు, బురాన్ దొడ్డి సర్పంచ్ రామాంజినేయులు, హెచ్ఎం నిర్మలా వసంత కుమారి, పాఠశాల చైర్మన్ డిష్ వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

జాతీయస్థాయి పోటీలకు విద్యార్థిని ఎంపిక

విశాలాంధ్ర - ఆత్మకూరురూరల్ : పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఆరవ తరగతి చదువుతున్న విద్యార్థిని షేక్ అప్సనా ఉత్తమ ప్రతిభను కనబరచి నెల్లూరు జిల్లాలో జరిగిన రాష్ట్రస్థాయి పాఠశాల క్రీడా పోటీలలో యోగ ట్రెడిషనల్ విభాగంలో రాష్ట్రస్థాయిలో మొదటి స్థానాన్ని సంపాదించి బంగారు పతకాన్ని సాధించింది రాష్ట్ర స్థాయిలో మొదటి స్థానాన్ని సాధించడం వల్ల ఈ విద్యార్థిని తమిళ నాడులో జరగబోయే జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక చేయబడింది. ఈ సందర్భంలో ప్రధానోపాధ్యాయులు ఆమెను ప్రశంసించారు. ప్రధానో పాధ్యాయులు కే.నాగరాజు మాట్లాడుతూ ఆత్మకూరు చరిత్రలోనే ఒక బాలిక యోగాలో జాతీయ స్థాయి పోటీలలో పాల్గొనడం మొదటిసారన్నారు. వ్యాయామ ఉపాధ్యాయుడు దేవానంద్, యోగ ఇన్స్ట్రక్టర్ షేక్ అక్బర్ బాష మాట్లాడుతూ జాతీయస్థాయి పోటీల్లో షేక్ అప్సన మంచి ఫలితాన్ని సాధిస్తుందని అన్నారు.

మహిళా సాధికారతే లక్ష్యం

విశాలాంధ్ర - చాగలమర్రి : మహిళా సాధికారతే కేంద్ర ప్రభుత్వ లక్ష్యం అని చాగలమర్రిలోని జనని మ్యాక్స్ సంస్థ సీఈఓ ఏవి రమణ అన్నారు. ఆయన గురువారం స్థానిక ఎస్బీఐ కాలనీలోని మ్యాక్స్ కార్యాలయంలో కేంద్ర ప్రభుత్వం, ఎంఎస్ఎంఈ సంయుక్త భాగస్వామ్యంతో నిర్వహిస్తున్న మహిళల కుట్టు శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం మహిళలు అన్నీ రంగాలలో సాధికారత సాధించేందుకు చర్యలు చేపట్టి స్థూల, చిన్న, మధ్యతరహ పరిశ్రమల మంత్రిత్వ శాఖల తరుపున పరిశ్రమలను ఏర్పాటు చేసుకోనేందుకు ఉచిత శిక్షణా శిభిరాన్ని స్వామి వివేకానంద సేవా సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తుందన్నారు. ఈ శిక్షణా కార్యక్రమంలో 36 రోజుల పాటు టైలరింగ్లో నిష్ణాతులైన శిక్షకులచే శిక్షణ ఇవ్వనున్నట్లు ఏవి రమణ తెలిపారు. ఈ కార్యక్రమంలో రిటైర్డు బ్యాంకు క్యాషియర్ ఉమాదేవి, జనని మ్యాక్స్ కార్యాలయ సిబ్బంది పర్వీన్, జ్యోతి, విమల, శిక్షకురాలు సులోచన తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి బేస్‌బాల్ పోటీలకు ఎంపిక

విశాలాంధ్ర - చాగలమర్రి : పట్టణం లోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ బేస్బాల్ పోటీలకు ఎంపికయ్యారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు కోటయ్య తెలిపారు. గురువారం జరిగిన అభినంద సభలో ఆయన మాట్లాడుతూ ఈ నెల 5వ తేదీన నంద్యాల జిల్లా కేంద్రంలోని రామకృష్ణ పీజీ కళాశాల క్రీడా మైదానంలో జరిగినటువంటి బేస్ బాల్ స్కూల్ గేమ్స్ ఎంపిక పోటీలలో పాల్గొని ప్రతిభ కనబరిచిన ఈ విద్యార్థులలో అండర్ 17 బాలుర విభాగంలో పందు, నిరంజన్ బాలికల విభాగంలో సమీరా,మనీషా మరియు అండర్ 14 బాలుర విభాగంలో చిన్న హరినారపుసింహ, బాలికల విభాగంలో నాగసంకీర్తన, స్టాండ్ బైగా మల్లిక రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారన్నారు. పిడి దాదాపీర్ పిఈటి భారతిలను పాఠశాల కమిటీ చైర్మన్ గౌస్ మొహిద్దిన్, హెచ్ఎం కోటయ్య,ఉపాధ్యాయులు ఐడికె శాస్త్రి, శ్రీనివాసులు, మహబూబ్ బాష, రవీంద్రారెడ్డి, మహబూబ్ బాషా, హరిహరనాథ్ రెడ్డి అభినందించారు.

క్యాన్సర్‌పై అవగాహన ర్యాలీ

విశాలాంధ్ర - బనగానపల్లె: మండలం పరిధిలోని టంగుటూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో క్యాన్సర్‌పై అవగాహన ర్యాలీ మెడికల్ ఆఫీసర్ శివశంకర్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మెడికల్ ఆఫీసర్ క్యాన్సర్ అనే ఒక మహమ్మారిని గుర్తించుటకు ఈనెల 14వ తేదీ నుంచి 18 సంవత్సరాలు దాటిన ప్రతి ఒక్కరికి క్యాన్సర్ స్క్రీనింగ్ అన్ని గ్రామీణ ప్రాంతాలలో చేయడం జరుగుతుందన్నారు. గుండెల్లో మంట ఇలాంటి లక్షణాలు ఎవరైనా ఉంటే క్యాన్సర్ స్క్రీనింగ్ చేయించుకోవాలని మెడికల్ ఆఫీసర్ కోరడమైనది. ఈ కార్యక్రమంలో ఎంపిహెచ్ఈఓఎస్ వెంకటేశ్వర్లు హెల్త్, సూపర్వైజర్ అయ్యమ్మ హెల్త్ ఎడ్యుకేషన్ సరస్వతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

సుబ్రహ్మణ్య షష్ఠి పురస్కరించుకొని రక్తదాన శిబిరము

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : నంద్యాల బ్లడ్ బ్యాంక్ నందు సుబ్రహ్మణ్య షష్ఠి పురస్కరించుకుని సురేష్ స్వామి ఆధ్వర్యంలో 25 మంది తన మిత్ర బృందం, సుబ్రహ్మణ్య స్వామి మాలధారణ స్వాములు స్వచ్ఛందంగా రక్తదానం చేయడము జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రవీంద్ర విద్యా సంస్థలు, బాల అకాడమీ ఛైర్మన్ లయన్ రవీంద్రనాథ్ పాల్గొని, మాట్లాడుతూ రక్తదానం ప్రాణదానంతో సమానమని, రక్తదానం చేసిన మూడు నెలల కాలంలో తిరిగి వృద్ధి చెంది, రక్తదానం చేయుటకు సన్నద్ధమవటం జరుగుతుందన్నారు. ఆపదలో ఉన్న వ్యక్తులకు, గర్భిణీ స్త్రీలు ప్రసవ సమయం నందు రక్తం అవసరం అవుతుందని కాబట్టి యువత రక్తదానం చేయుటకు ముందుండాలని కోరారు. సురేష్ స్వామి వారి మిత్ర బృందం, నంద్యాల బ్లడ్ బ్యాంక్ మేనేజర్ అచ్యుత్ తదితరులు పాల్గొన్నారు.

శిశు గృహంను సందర్శించిన శేషాద్రి

విశాలాంధ్ర - కర్నూలు ఎడ్యుకేషన్: శిశు రక్షణ దినోత్సవం సందర్భంగా కర్నూల్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి.లీలా వెంకట శేషాద్రి కర్నూలులోని సి.కాంప్ నందు గల శిశు గృహంను సందర్శించి, పరిశీలించి, అవగాహన సదస్సును నిర్వహిం చారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి.లీలా వెంకట శేషాద్రి, ప్రజా వినియోగ సేవల కోసం శాశ్వత లోక్ అదాలత్, చైర్మన్ ఏఓ వెంకట హరినాథ్, కర్నూలు సి.కాంప్ నందు గల శిశు గృహం నందు శిశు రక్షణ దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యాలయానికి సంబందించిన రిజిస్టర్‌లను పరిశీలించి, అక్కడ ఉన్న పిల్లలకు అవసరమైనచో ఉచిత న్యాయ సహాయంను జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ద్వారా పొంద వచ్చని తెలియజేశారు. సదస్సులో మహిళా, శిశు సంక్షేమ శాఖ అధికారిని అనురాద, డాక్టర్ శిరీష, డాక్టర్ నిశి గ్రేస్, డాక్టర్ జానకి రామ్ రెడ్డి, లీగల్ అయిడ్ అడ్వొకెట సులోచన, నవయుత ఎన్‌జివో డైరెక్టర్ లక్ష్మినారాయణ, రిసోర్స్ పర్సన్లు గా నియమించారు. వీరు శిశువుల రక్షణ, శిశువులు, నవజాత శిశువుల పట్ల సంరక్షణ, జాగ్రత్తల గురించి అవగాహన కల్పించారు.